తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# మా ఊరిలో జరుగుతున్నా... సమాచారం ఇవ్వరా!

**- ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులకు ఎమ్మెల్యే సంజీవయ్య ప్రశ్న**



తడ, ఆగస్టు 29 ప్రభాతవార్త : తడ మండలం కాదలూరుకు దగ్గరలోని ఒక ప్రైవేటు లేఅవుట్‌లో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు నిరుద్యోగులకు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మంగళవారం ఏకంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే కాదలూరు గ్రామానికే చెందిన సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు సమాచారం ఆలస్యంగా అందింది. ఆ గ్రామ సర్పంచ్‌గా సంజీవయ్య తల్లి కిలివేటి మస్తానమ్మ కొనసాగుతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు మూడు రోజులు చెన్నైలోనే ఉండి ఇక్కడి లేఅవుట్ నిర్వాహకులతో కార్యక్రమం పనులు నిర్వహించారు. ఒక కేబినెట్ మంత్రి కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులకు చెప్పకుండా ఏర్పాటు చేయడం పలువురిని ఆశ్చర్యపరిచింది. ఇదే విషయాన్ని ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో గట్టిగా మాట్లాడారు. సంబంధిత మేనేజింగ్ డైరెక్టర్ దీనికి బాధ్యత వహించాలని మండల వైసీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కూడా వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు 300 మందికి శిక్షణ ఇవ్వడానికి తడ, విజయవాడలలో కేంద్రాలు మంజూరు చేశారు. అందులో తడలో ఐటిఐ ఉన్నప్పటికీ దీనిని ప్రైవేటు స్థలంలోని భవనంలో ప్రారంభించడాన్ని పలువురు ప్రశ్నిస్తున్నారు. కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యేతో పాటు సంబంధిత శాఖ అధికారులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, కొందరు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు శ్రీశారదా పీఠాధిపతికి అహ్వానం



ఆహ్వానపత్రికలను స్వామీజీకి అందజేస్తున్న ఆలయ ఛైర్మన్, ఈఓలు

కాణిపాకం, ఆగస్టు 29 ప్రభాతవార్త: సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో జరుగనున్న స్వామివారి 2023 సంవత్సరం వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామికి దేవస్థానం తరపున మంగళవారం ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈమేరకు ఈ ఉత్సవాల్లో పాల్గొనాలని కోరుతూ ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశులు శ్రీశారదా పీఠాధిపతిని ఉత్తరాఖాండ్‌లోని రుషికేష్‌లో కలసి ఆహ్వానపత్రికలను అందజేశారు. అలాగే స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. బ్రహోత్సవ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అక్టోబర్ 2న స్వామీజీ కాణిపాకం వస్తున్నట్లు ఛైర్మన్, ఈఓలకు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



తిరుపతి (క్రీడ), ఆగస్టు 29 ప్రభాతవార్త : హాకీ మాంత్రికుడు లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుండి ప్రారంభమై ఎస్వీ యూనివర్సిటీ మెయిన్ గేట్ మీదుగా స్పోర్ట్స్ కాంప్లెక్స్ వరకు జిల్లా ఒలంపిక్ సంఘం సహాయంతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో భాగంగా విద్యాశాఖ వారు ఐదు ఉత్తమ పాఠశాలలు ఆర్‌పిబిఎస్ జడ్పి హైస్కూల్ శ్రీకాళహస్తి, డా. బిఆర్ అంబేద్కర్ గురుకులం, కోట, జడ్పి హైస్కూల్, సొరకాయలపాలెం, జడ్పి హైస్కూల్, రేణిగుంట, జడ్పి హైస్కూల్ వడమాలపేట పాఠశాలలో క్రీడా ప్రతిభ అవార్డులు ముఖ్య అతిధులచే ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో సిఈఓ మురళీకృష్ణ, చీఫ్ కోచ్ సయ్యద్ సాహెబ్, డిఈఓ శేఖర్, ఒలంపిక్ సంఘం శాంతారెడ్డి, ప్రవీణ్, శ్రీధర్ శిక్షకులు, ఎస్‌జిఎఫ్ వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వినాయక సాగర్‌లో నిమజ్జనానికి సహకరించండి

**-మేయర్‌కి, కమిషనర్‌కి వినాయక నిమజ్జనం కమిటీ వినతి**



తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : తిరుపతి వినాయక సాగర్‌లో వినాయకుని నిమజ్జనానికి ఏర్పాటు చేయండని మేయర్ శిరీషకు, కమిషనర్ హరితకు వినాయక నిమజ్జనం కమిటీ వినతి పత్రం అందజేసారు. తిరుపతి నగరంలో గత 22 సంవత్సరాలుగా వినాయక చవితి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా నిమజ్జనం ఏర్పాటు చేయడం జరుగుతోందని నగర పాలక సంస్థ సహకారం మరువలేని దని, నిమజ్జన మహోత్సవ కమిటీ నాయకులు సామంచి శ్రీనివాసులు,గుండాల గోపినాథ్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, భానుప్రకాష్ రెడ్డి, మాంగాటి గోపాల్ రెడ్డి తెలిపారు. రానున్న వినాయక చవితి నిమజ్జనానికి, ఏర్పాట్లు చేయాలని, సాగరం మద్యలో నాట్య గణపతి విగ్రహాన్ని ప్రతిష్టించాలని, కోరుతూ నిమజ్జన మహోత్సవ కమిటీ నాయకులు నగర పాలక సంస్థ మేయర్ శిరీషకు నగర పాలక సంస్థ కమిషనర్ హరితకి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జన కమిటీ సభ్యులు కరాటి శ్రీనివాస్, చెన్నం నవీన్ ఆముదాల తులసీరామ్, తొండమునాటి సుబ్రమణ్యంరెడ్డి, శరత్ జీవన్ చంద్ర పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం పనులు మెరుగ్గా చేపట్టాలి :కమిషనర్

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : తిరుపతి నగరంలో పారిశుద్ధ్యం పనులు మెరుగ్గా చేపట్టేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను, సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. నగరంలో పారిశుద్ధ్యం, యూజర్ చార్జీలు వసూళ్ల తదితర అంశాలపై ఎస్వీయూ సెనేట్ హాల్‌లో రెవెన్యూ, శానిటేషన్, అడ్మిన్ సెక్రటరీలతో మంగళవారం కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు శానిటరీ సెక్రటరీలు ఉదయం 5.30 గంటలకే తమ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని అన్నారు. చెత్త వాహనాలు ప్రతి రోజు నిర్దిష్ట సమయంలో ఇంటింటికి వెళ్లేలా చూడాలన్నారు. రెవెన్యూ అధికారులు, అడ్మిన్ సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీలు కలసి కట్టుగా పని చేయాలన్నారు. ప్లాస్టిక్ విధానాన్ని మరింత పటిష్టంగా చేపట్టాలన్నారు. బహిరంగ మూత్ర విసర్జన, ప్లాస్టిక్ వినియోగం పై అపరాధ రుసుములు విధించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, రెవెన్యూ ఆఫీసర్స్ సేతుమాధవ్, కెఎల్ వర్మ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, అడ్మిన్, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## వైద్యుడికి బెదిరింపులు! : డాక్టర్‌తో...స్టాఫ్‌నర్సు గొడవ

దొరవారిసత్రం, ఆగస్టు 29 ప్రభాతవార్త : ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు చికిత్స అందించడంలో వైద్యులు విఫలమవుతూ ఒకరిపై ఒకరు దుర్భాషలాడు కోవడంతో పలువురు విమర్శలు వ్యక్తం చేస్తున్నా రు. దొరవారిసత్రం ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిపై స్టాఫ్‌నర్సు గొడవకు దిగడంపై చుట్టుపక్కల వారు వైద్యుడికే బెదిరింపులు ఏమిటని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. వేల రూపాయలు విలువ చేసే వ్యాక్సిన్లు విసిరేసి చెడిపోకుండా ఉన్న మందులను ఫ్రిజ్‌లో పెట్టి ఉంటే, ఫ్రిజ్‌లోకి కరెంటు రాకుండా స్విచ్‌లు ఆఫ్ చేస్తూ ప్రభుత్వ సొమ్మును నాశనం చేస్తున్న ఓ స్టాఫ్‌నర్సుపై ఫిర్యాదులు అందడంతో వైద్యాధికారి స్టాఫ్‌నర్సును పిలిచి వివరాలు సేకరించారు. అయితే ఈ వైద్యాధికారిని ఆ స్టాఫ్‌నర్సు బెదిరిస్తూ ఇష్టారాజ్యంగా దుర్భాషలాడటంతో అక్కడ ఉన్న అందరూ అవాక్కయ్యారు. దొరవారిసత్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డిడిఓ దృష్టికి ఫిర్యాదులు చేశారు. ఆసుపత్రిలో కుక్క కాటుకు మందు కోసం నేలపట్టు గ్రామానికి చెందిన బాధితులు వస్తే ఇంజక్షన్లు లేవని పంపించడంపై గ్రామస్థులు ఫిర్యాదులు చేశారు. దీనికితోడు ఉన్న అన్ని మందులను ధ్వంసం చేసి ఇక్కడ మందులు లేనట్లు చూపడంపై స్థానిక వైద్యాధికారి స్టాఫ్‌నర్సులను నిలదీశారు. దీంతో స్టాఫ్‌నర్సు ఆ వైద్యాధికారిపై నీ అంతు చూస్తాను, నీపై ఫిర్యాదు చేస్తానంటూ బెదిరించడం గమనార్హం. దీనిపై 'ప్రభాతవార్త' డిడిఓ చైతన్యను వివరాలు అడగ్గా, స్టాఫ్‌నర్సు ప్రతిరోజు ఏదోఒక సిబ్బందితో గొడవ పడుతోందని, వ్యాక్సిన్ బాధ్యతాయుతంగా ఉంచకుండా పారేసిందని తెలియజేశారు. ఫార్మాసిస్ట్‌ను ఇబ్బంది పెట్టాలని వేల రూపాయలు విలువ చేసే వ్యాక్సిన్లు ఉండే ఫ్రిజ్‌కు కరెంట్ సరఫరా నిలిపేసిందని తెలిపారు. దీనికితోడు నైట్ డ్యూటీలు రాను అని, అవసరమైతే ఆబ్‌సెంట్ వేసుకోవాలని తెలిపిందన్నారు. ఈ సంఘటనపై డిఎంహెచ్‌ఓకు ఫోన్ ద్వారా సమాచారం అందించామని తెలిపారు.

# పోలీసుల నిబద్ధతోనే... సమాజంలో ప్రశాంతత

**నెలవారి నేర సమీక్షలో జిల్లా పరమేశ్వరరెడ్డి**





సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి పరమేశ్వరరెడ్డి-హాజరైన జిల్లా పోలీసు అధికారులు

తిరుపతి క్రైం, ఆగస్టు 29 ప్రభాతవార్త : సమాజంలో ప్రశాంతతకు, శాంతి భద్రతల పరిరక్షణకు నిదర్శనం పోలీసుల నిబద్ధతే అని జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం సావేరి అతిథిగృహం సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా ఎస్పి పరమేశ్వర రెడ్డి జిల్లా పోలీసు అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశం నిర్వహిం చారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యలు, అతి తీవ్రమైన, తీవ్రమైన కేసులు, ఎస్సి, ఎస్టి కేసులు, ప్రయారిటీ పిటి కేసులు స్థితిగతులు, ఎన్‌డిపిఎస్ కేసులు, మిస్సింగ్ కేసులు, నాన్ బైలబుల్ వారెంట్లు తదితర విషయాలపై జిల్లా పోలీసు అధికారుల ద్వారా సమాచారాన్ని సేకరించి తగిన సూచనలు, సలహాలు, మెలకువలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎవరైనా తరచుగా క్రైమ్ నేరాలకు పాల్పడితే సంబంధిత పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, నేరస్తులను నేరస్తులగానే చూడాలని వారిపై గట్టి చర్యలతో పాటు నిఘా ఉంచాలని, నాన్ బైలబుల్ వారెంట్ కేసులలో, జైలు శిక్ష అనుభవించి మధ్యలో పెరోల్ పైన బయటకు వచ్చిన వారిపై ప్రత్యేకమైన నిఘా ఉంచాలన్నారు. ఎస్ఐ నుండి డిఎస్పి స్థాయి అధికారి వరకు ప్రతి రోజు సస్పెక్ట్‌లను తప్పనిసరిగా తనిఖీ చేయాలన్నారు.

సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ పెంచాలని తద్వారా ఇతర రాష్ట్రాల స్మగ్లర్లు మన రాష్ట్రంలోకి వచ్చి స్మగ్లింగ్ చేయడాన్ని నివారించవచ్చునన్నారు. స్మగ్లర్ల కదలికలపై ప్రత్యేకమైన నిఘా ఉంచి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను గుర్తించి అక్కడ చెక్ పోస్టులను, సిసి కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతర వాహన తనిఖీలను చేయాలని ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. ఇటీవల కాలంలో తిరుపతి జిల్లా వ్యాప్తంగా శరవేగంగా జాతీయ రహదాల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో రోడ్ డైవర్షన్ ఉన్న ప్రాంతాలలో సూచిక బోర్డులు, హెచ్చరిక సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. మహిళలు, బాలికల మిస్సింగ్ కేసులను మొదటి ప్రాధాన్యత కేసులుగా స్వీకరించి, త్వరితగతిన చేధించి కనబడకుండా తప్పిపోయిన వారిని కనిపెట్టి, వారి కుటుంబ సభ్యులకు అప్పజెప్పవల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని పునరుద్ఘాటించారు. తద్వారా సదరు బాధిత కుటుంబానికి ఒక మంచి భవిష్యత్తును ఇచ్చిన వాళ్లమవుతామని ఉపదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పిలు వెంకట్రావు పరిపాలన, కులశేఖర్ శాంతి భద్రత, రాజేంద్ర సెబ్, విమల కుమారి నేర విభాగం, మునిరామయ్య తిరుమల, ఎస్పి డిఎస్పి గిరిధర్, జిల్లాలోని డిఎస్పిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా వ్యాప్తంగా వార్డు కానిస్టేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయడమైందని వార్డు కానిస్టేబుల్స్ ద్వారా ఆయా వార్డులకు సంబంధించిన గ్రూప్ తగదాలు, గుండాయిజం, రౌడీయిజంల గురించి సమగ్రమైన సమాచారాన్ని సేకరించి ఎస్‌హెచ్‌ఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్‌బిడబ్ల్యు కేసులపై శ్రద్ధ వహించాలని, పాత కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్ట పరిధిలో ముగింపు పలకాలనీ ప్రాపర్టీ కేసుల రికవరీ, డిస్పోజబుల్ శాతాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. జిల్లా పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసులను ఆలస్యం కాకుండా పరిష్కరించాలన్నారు. తిరుపతి జిల్లా ఒక ఆధ్యాత్మిక ప్రదేశం అందువల్ల జిల్లాలో డ్రగ్స్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా చేయవల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎన్‌డిపిఎస్ కేసులకు సంబంధించి వినియోగదారుల నుండి విక్రేతలు, రవాణాదారుల వరకు ఉన్న నెట్వర్క్‌ను చేధించి అందరిని అరెస్టు చేయాలని అన్నారు.

గంజా విషయంలో ఇతర జిల్లాలతో పోల్చుకోకండి. తిరుపతి జిల్లాలో ఏ చిన్న ఘటన జరిగినా అది తీవ్ర స్థాయిలో ఉన్నట్లు బహిర్గతమవుతుందని అది దృష్టిలో పెట్టుకుని నేరస్తులను నేరస్థులుగానే చూసి కఠిన నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాకు

## జయహో ...ఎన్టీఆర్

**-రూ.100 స్మారకనాణెం దేశానికి గర్వకారణం -టిడిపి నేతల సంబరాలు**



తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్త : సినీనటుడుగా... రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకువచ్చి,ప్రజలే కుటుంబ సభ్యులుగా పాలనచేసిన మాజీముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీరామారావు సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 100 రూపాయలు స్మారకనాణేం తీసుకురావడం గర్వకారణమని టిడిపి నేతలు పేర్కొన్నారు. ఎన్టీఆర్ పేరున నాణేన్ని ముద్రించడం దేశానికి గర్వకారణమన్నారు. ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాల యంగా గాంధీ ఆశయాల్ని ప్రజలకు చేరువచేసిన ఏకైక మహానుభావుడు ఎన్టీఆర్‌అన్నారు. మంగళవారం ఉదయం ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీశ్రేణులు ఎం.సుగుణమ్మ, నరసింహ యాదవ్, సూరాసుధాకర్‌రెడ్డి, వి.పుష్పావతియాదవ్, దంపూరి భాస్కర్, బుల్లెట్‌రమణ, వట్టికుంట శంకర నారాయణ, టిడిపి కార్పొరేటర్ ఆర్‌సి మునికృష్ణ, మహేశ్ యాదవ్, కంకణాల రజినీకాంత్‌నాయుడు, కుమారమ్మ, ఊట్లసురేంద్రనాయుడు, ఊకా విజయకుమార్, సింగంశెట్టి సుబ్బరామయ్య, ఆనంద్‌యాదవ్, కృష్ణ యాదవ్, వెంకీరాయల్, నాగమణి, సింధుజ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల కోసం పింక్ టాయిలెట్స్ : కమిషనర్





తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29 ప్రభాతవార్త : మహిళల కోసం పింక్ టాయిలెట్స్ ఏర్పాటు చేస్తున్నామని కమిషనర్ హరిత పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి ఆర్టీసి బస్టాండ్ ప్రాంగణంలో ఎంఎస్ సుబ్బలక్ష్మి సర్కిల్ సమీపంలో ఏర్పాటు చేస్తున్న పింక్ టాయిలెట్స్ పనులను కమిషనర్ పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా, ఆధునిక వసతులతో మహిళలు, చంటి బిడ్డ తల్లులకు, చంటి బిడ్డలను దృష్టిలో వుంచుకుని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో అన్నీ పనులు పూర్తి చేసి పింక్ టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఆమె తెలిపారు.ఆమెతో పాటు డిఈ విజయకుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంటాక్టు ఉపాధ్యాయులను రెగ్యూలర్ చేయండి



శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త : సాంఘీక సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న కాంటాక్టు ఉపాధ్యాయుల బాధలను గుర్తించి పరిష్కరించాలని మంగళవారం సాంఘీకసంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జునకు రెసిడెన్షియల్ కాంటాక్టు టీచర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ నాయకులు విన్నవించారు. మంగళవారం మంత్రి నాగార్జున కాసాతోటలోని బిఆర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ బాలికల గురుకులాన్ని సందర్శించారు. మంత్రి ని కాంటాక్టు లెక్చరర్లు కలసి తమ బాధలను విన్నవించారు. వారు తమ బాధలను వివరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ గురుకులాల్లో 793 మంది ఉపాధ్యాయులు సుమారు 16 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు వివరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి సొసైటీ పరిధిలో పని చేస్తున్న కాంటాక్టు టీచర్లను కూడా రెగ్యూలర్ చేయాలని కోరారు. మంత్రి నాగార్జున్ స్పందించి ఈ సమస్యను తాను సిఎం దృష్టికి తెచ్చి పరిష్కరించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. మంత్రితో పాటు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి కూడా వినతి పత్రం అందించారు.

## ఇసుక దోపిడీని నిలువరించండి..!

**-టిడిపి ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని**



చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రభుత్వ యంత్రాంగం ఇసుక దోపిడీని అడ్డుకోవాలని టిడిపి నియోకవర్గ ఇన్‌చార్జ్, ఎంఎల్ఏ అభ్యర్థి పులివర్తి నాని కోరారు. రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు మంగళవారం సత్యాగ్రహ దీక్షలో భాగంగా.. స్థానిక టిడిపి కార్యాలయం నుండి ర్యాలీగా రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని ఇసుక దోపిడీపై ఏఎస్ఓ స్వర్ణలతకు ఫిర్యాదు చేశారు. అక్కడి నుండి తిరిగి పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్ఐ రవీంద్రనాద్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణా కేవలం అధికార పార్టీ నాయకులు మాత్రమే చేయాలని, టిడిపి నాయకులు చెలానా వున్నప్పటికీ ఇసుకను తరలించడంపై కేసులు పెట్టడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, టిడిపి నాయకులు హేమాంబరధరరావు, సింగు సుధ, పల్లినేని సుబ్రమణ్యం నాయుడు, పెరుమాళ్ పల్లి ఈశ్వర్‌రెడ్డి, తిరుమల రెడ్డి, చినబాబు, కొండూరు ప్రవీణ్ రాయల్, కాపువీధి సునీల్, వీరంగారి రమేష్‌రెడ్డి, సక్కుర్ ధనంజయ రెడ్డి, శానంబట్ల తులసి రెడ్డి, ఏ.జి.పల్లి బాల, శ్రీదర్ నాయుడు, ప్రభాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, మండలం లోకేష్ రాయల్, హుస్సేన్, ఉమాపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పుష్కరిణి మరమ్మతులు పూర్తి

**-పుణ్యతీర్థాలను విడవనున్న టిటిడి**



తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి: వెంకన్న ఆలయానికి ఉత్తరం వైపు ఉన్న పవిత్రపుష్కరిణి మరమ్మతులు, శుద్ధి పనులు పూర్తయ్యాయి. ప్రతి ఏడాది స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆరంభానికి ముందు నెలరోజులపాటు పుష్కరిణిని మూసివేసి శుద్ధిచేయడం, మరమ్మతులు చేపట్టడం పరిపాటి. ఆగస్టు 1వతేదీ నుండి నీటిని తొలగించి పుష్కరిణిలోపల ఉన్న పైపులైన్ల మరమ్మతులు, పుష్కరిణి సివిల్ పనులు చేపట్టారు. సెప్టెంబర్‌లో వెంకన్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు మొదలుకానున్నాయి. నెలరోజులు పుష్కరిణి హారతి లేదు. భక్తులను కూడా అనుమతించలేదు. కొన్నివేల పుణ్యతీర్థాలు కలిసే గోవిందుని పుష్కరిణిలో సాదారణంగా నీరు నిల్వావుండే అవకాశం లేదు. పుష్కరిణిలో నీటిని ప్రతిరోజూ నిరంతరాయంగా శుద్ధిచేసి తిరిగి వినియోగించేందుకు అత్యుత్తమ రీసైక్లింగ్ వ్యవస్థ అందుబాటులో ఉంది. నిరంతరాయంగా కొంత శాతం నీటిని శుద్ధిచేసి తిరిగి వినియోగిస్తారు. చివరగా పుష్కరిణిలో నీటిని నింపిపూర్తిగా సిద్ధం చేశారు.

## నారా భువనేశ్వరిచే సంజీవని ఆరోగ్య కేంద్రం ప్రారంభం



సంజీవని ఆరోగ్య కేంద్రంను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి మంగళవారం కుప్పంలో పర్యటించారు. ఈసందర్భంగా తొలుత కుప్పం శ్రీ తిరుపతి గంగమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్థానిక ప్యాలస్ రోడ్‌లో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రంను, మొబైల్ క్లినిక్ వ్యాన్ (ఆరోగ్యరథం)ను ప్రారంభించారు. అనంతరం మండలంలోని బంగానత్తం గ్రామంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరంను సందర్శించారు. అనంతరం శాంతిపురం మండలం కదిరి ఓబనపల్లి వద్ద నూతనంగా నిర్మిస్తున్న సొంత ఇంటిని నారా భువనేశ్వరి పరిశీలించారు. కాగా నారా భువనేశ్వరికి అడుగడుగునా దేశం నేతలు, తెలుగు మహిళలు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్, పిఇఎస్ యూనివర్సిటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంఆర్ దొరస్వామి నాయుడు, ఎమ్మెల్సీ డా॥ కంచర్లశ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్,శాంతారాం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, నేతలు త్రిలోక్, కన్నన్, మంజునాథ్, ఆర్ముగం, కౌన్సిలర్లు సోమశేఖర్, జిమ్‌దాము, జాకీర్, ప్రతాప్, రామచంద్ర, మణి, వెంకటేష్, రాజగోపాల్, బాలాజీ, తెలుగు మహిళ అధ్యక్షురాలు అనసూయ, వసంతమ్మ, శారదమ్మ, సుగుణమ్మ,పద్మ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాను పరిశీలించిన కలెక్టర్ / -గ్రామాల్లో స్వయంగా పరిశీలన



ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

తొట్టంబేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త : మండలంలోని చిన్నసింగమాల, గురుకుల పాళెం గ్రామాల్లో ఓటరు జాబితాల్లో తొలగింపులు, చేర్పులు సక్రమంగా ఉన్నాయా? లేదా అని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిమంగళవారం ఆకస్మికంగా తనిఖీచేశారు. తిరుపతి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కలెక్టర్ తనిఖీలు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిందని దీంతో అన్ని చోట్ల పక్కాగా ఓటరు జాబితాలు ఉన్నాయా? లేదా అని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. ఓటరు జాబితాలో తొలగింపులు చేర్పులు సవరణలు పక్కాగా ఉన్నాయా లేదా అని ఉన్నత స్థాయి అధికారులు పరిశీలన చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గత ఏడాది 2022 నుంచి మృతిచెందిన వారి ఓట్ల తొలగింపు, ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారి ఓట్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదును పరిశీలించారు. చన్నిసింగమాల గ్రామంలో ఓటరు జాబితాలో తొలగింపుపై విచారణ జరిపారు. అలాగే గురుకులపాళెం గ్రామంలో ఓటరు తొలగింపు కరెక్టా కాదా అనేది సంబందిత కుటుంబ సభ్యులను అడిగి నిర్ధారించుకున్నారు. జిల్లా కలెక్టర్‌గా తాను ప్రతి నియోజకవర్గంలో 100 ఓటర్లను తనిఖీచేయాలని, ఎఈఆర్ఓ, ఈఆర్ఓలు 1000వరకు తనిఖీచేయాలని, ప్రత్యేక సిబ్బంది 500వరకు తనిఖీచేయాలని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు తొలగింపులు రికార్డు పక్కాగా నిర్వహణ చేయాలని ఆర్డీవో రామారావుకు కలెక్టర్ సూచించారు. బిఎల్‌వోలు ఎప్పుడు అడిగినా కరెక్ట్‌గా సమాచారం ఇచ్చే విధంగా సిద్దంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో శ్రీకాళహస్తి ఆర్డీవో కెఎస్.రామారావు, తొట్టంబేడు తహాశీల్దార్ ఇ.సుధీర్‌రెడ్డి, ఆర్డీవో కార్యాలయ అధికారి రామమోహన్, స్థానిక విఆర్‌ఓలు మువర్ణ, మురళీ, సురేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు మహిళలచే నారా భువనేశ్వరికి మెమెంటో అందజేత

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త :



తెదేపా అధినేత, మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరిని మంగళవారం కుప్పం నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్బం గా నారా భువనేశ్వరికి మెమెంటో అందించారు. తెలుగుమహిళలు చేపడుతున్న కార్యక్రమాల పట్ల వారిని అభినందించారు.నియో జకవర్గ అధ్యక్షురాలుఅనసూయ,కుప్పంమండలఅధ్యక్షురాలువసంతమ్మ,జిల్లామహిళావిభాగం నేతలు పాల్గొన్నారు.

## బాలకచ వివాహాలు, చైల్డ్ లేబర్‌పై అవగాహన సదుస్స



వాకాడు, ఆగస్టు 29, ప్రభాతవార్త

కామన్‌మినిమం ప్రోగ్రాంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో బాలరక్ష భారత్ సమస్త ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, చైల్డ్ లేబర్ తదితర అంశాలపై అవగాహన సదస్సు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సిఎంసి చైర్ పర్సన్ మాధవి, బాలరక్ష భారత సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ గీత తదితరులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాకాడు గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ పాపా రెడ్డి రాజశేఖర్ రెడ్డి, బాలరక్ష భారత్ ప్రతినిధులు పాపా రావు, ఉదయ్, శైలజ, రమేష్, నారాయణ, కిషోర్ తదితరులతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

## మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు పట్టణంలో మహాశక్తి కార్యక్రమం ముగింపు

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

సెప్టెంబర్ 1 నుంచి గూడూరు నియోజకవర్గంలో నిర్వహించే బాబు ష్యూరిటీ గ్యారంటీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమంలో మహిళలు కోసం చేపట్టిన మహాశక్తి కార్యక్రమంలో మహిళలకు మన ప్రభుత్వం వస్తే ఏమేమి అందిస్తుందో ప్రతి ఒక్కరికి తెలిపేలా 30 రోజుల పాటు 40 పంచాయితీలు పర్యటించే విధంగా కార్యక్రమం చేపట్టామని తెలిపారు. అందులో భాగంగా గత నెల 29 తేది నుండి ఈ రోజుటి వరకు గూడూరు నియోజకవర్గ మహిళలు 40 పంచాయితీలలో పర్యటన చేసి, చంద్రబాబు నాయుడు మహిళలకు ప్రకటించిన వరాల గురించి వారికి తెలుపుతూ, గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించడం జరిగిందన్నారు. 25 మంది మహిళలు రెండు టీమ్‌లుగా నియోజకవర్గంలో పర్యటించారని, వారందరూ కష్టపడి రోజు కార్యక్రమాలకు వెళ్లేవారని, వారందరని ఈ రోజు సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. మహాశక్తి నాయకులు గ్రామాలలో పర్యటించేటప్పుడు ఆ గ్రామంలో ఉన్న సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చారు. ఆ సమస్యలను గుర్తు పెట్టుకుని రేపు అధికారంలోకి రాగానే వారి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పున్నామన్నారు. అందరం ఈ సైకో పాలనకు బుద్ధి చెప్పి చంద్రన్న పాలనకు స్వాగతం పలకాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాశక్తి నాయకులు గుండాల లీలావతి, మట్టం శ్రావణి రెడ్డి, దువ్వూరు భారతి రెడ్డి, గుండాల భారతి, శ్రీపతి నరసమ్మ, తాళ్ళ సుబమ్మ, దాసరి శైలజ, ముప్పాల సుబరత్నమ్మ, షేక్, పర్వీన్, నిమ్మల సరస్వతమ్మ, మాజీ కౌన్సిలర్లు కోడిపర్తి కల్పన, పిల్లెల శ్రీదేవి, కీర్తిపాటి సుధా, తాటిపర్తి రేవతి, మాధవి, గుండాల శ్రీదేవి, నెలటూరు సుప్రజ, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు పులిమి శ్రీనివాస రావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, అరికట్ల మస్తాన్ నాయుడు, నియోజకవర్గం మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీం, మాజీ కౌన్సిలర్ వాటంబేటి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ వెంకటరమణారెడ్డి గూడూరులో ఆకస్మిక తనిఖీ

గూడూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త

గూడూరులో మంగళవారం తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఓటర్ల జాబితాను, పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ 2024 ఉత్తర్వులను అనుసరించి తప్పులు లేని నిష్పక్షపాత ఓటర్ల జాబితా తయారీ లక్ష్యంగా 120 ఓటర్ల జాబితాలో జరిగిన మొత్తం 14575 తొలగింపులకు సంబంధించి పలు పోలింగ్ బూత్‌ల పరిధిలో ఓటర్ జాబితాను క్షేత్ర స్థాయిలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. వెంకటరమణారెడ్డి, ఆర్డిఓ గూడూరు కిరణ్ కుమార్, నియోజకవర్గ ఓటరు జాబితా పరిశీలన ప్రత్యేక అధికారి సతీష్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓటరు జాబితా నవీకరణ పకడ్బందీగా నిష్పక్షంగా, లోపాలు లేకుండా ఉండేలా సంబంధిత ఈఆర్వోలు, ఏఈఆర్వోలు పర్యవేక్షణ చర్యలు ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గూడూరు నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లకు చెందిన గృహలను కలెక్టర్ ఆకిస్మక తనిఖీ చేసి ఆర్డివో, తహశీల్దార్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత బిఎల్ఓలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గూడూరు మండలంలోని గూడూరు మండలంలోని పోలింగ్ బూత్‌లు 91 తిప్పవరప్పాడు, పిఎస్ 19 మాలవ్య నగర్, పిఎస్ 55 ఐసిఎస్ రోడ్డు, పిఎస్ 125, 126 కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎలక్షన్ సంబంధిత ఫైళ్లను భద్రపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గూడూరు లీలారాణి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, చిల్లకూరు తహశీల్దార్ శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు బిఎల్ఓలుపాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికే గడపగడపకు

– ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త :



ప్రజాసమస్యల పరిష్కారానికే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలతో గడపగడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మెప్మా కార్యాలయంలో జరిగిన అధికారుల సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. వార్డుల పరిధిలో కౌన్సిలర్లు విధిగా పాల్గొని ప్రజల సమస్యల పరిష్కారంకు చొరవ చూపాలన్నారు. సమావేశంలో ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, కమీషనర్ నరసింహ ప్రసాద్, సలహాదారు ఆర్. శ్రీనివాసులు, కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పది లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త :



కుప్పం మున్సిపల్ పరిధి 13వ వార్డుకు చెందిన వీరభద్ర కాలేయ (లివర్) సంబంధిత వ్యాధితో బాధపడేవారు. ఇతనికి కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స నిర్వహించారు. అప్పులు చేసి అతని కుటుంబీకులు అతనికి చికిత్స అందించారు. దీంతో వీరభద్ర కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద పది లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంగళవారం బాధిత కుటుంబానికి చెక్కును ఎమ్మెల్సీ భరత్, వార్డు కౌన్సిలర్ హంస సోమశేఖర్‌లు అందించారు. వీరభద్ర త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా తెలుగుభాష..జాతీయ క్రీడాదినోత్సవం

కుప్పంరూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :




తెలుగుభాష, జాతీయ క్రీడా దినోత్సవాలను స్థానిక హాకింగ్స్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించారు. స్కూల్ ఫౌండర్ హఫీజ్ మాట్లాడుతూ గిడుగురామూర్తి పంతులు నేటి తరానికి స్ఫూర్తి అన్నారు. అనంతరం బహుమతులు అందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు షబ్బీర్, రఫీక్, ప్రిన్సిపాల్ ఆంటోని రాజ్, వైస్ ప్రిన్సిపాల్ అరుణసింగ్ చౌహాన్, ఉపాధ్యాయులు శబరినాథ్, గణేష్, నేత్రావతి, రుక్మిణి, ద్రాక్షాయణి, గాయత్రి పాల్గొన్నారు.అదేవిధంగా స్థానిక నారాయణ పాఠశాలలో సైతం మాతృభాష దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎజిఎం అవధానం ఫణికుమార్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్,ఎఒ నరేష్, డీన్ జోసెఫ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**సామగుట్టపల్లిలో :** సామగుట్టపల్లి యుపి స్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. తెలుగు ఉపాధ్యాయులు గాలి సురేష్ మాట్లాడు తూ తెలుగు భాషను ప్రజలు బ్రతికించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలుగుభాషను అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో తప్పక ఉపయోగించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భువనేశ్వరి, సౌజన్య, నిర్మల, సరస్వతి, గాయత్రి పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాష దినోత్సవం వేడుకలు

శాంతిపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త :



మండలంలో తెలుగుభాష దినోత్సవ వేడుకలను ఘన ంగా నిర్వహించారు. స్థానిక పరమహంస యోగానంద, వివేకానంద పాఠశాల, అన్ని ప్రభుత్వ పాఠశాలలు, మండల సచివాలయం వద్ద తెలుగుతల్లి విగ్రహంకు ఘన నివాళులు అర్పించారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణలతో అలరించారు. ఆజాద్ హుసేన్, అమ్ము మాలతి, ఆనంద్, నంజుండరావు, రవి నాయక్ పాల్గొన్నారు.

## కుప్పంలో రైల్ల స్టాపింగ్‌కు అనుమతులు :ఎమ్మెల్సీ భరత్

**కుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త :** కుప్పంలో రెండు రైల్ల స్టాపింగ్‌కు రైల్వే ఉన్నతాధికారులు అనుమతులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్సీ భరత్ తెలిపారు. హుబ్లీ– కరటగి మధ్య తిరిగే రైలు సెప్టెంబర్ 1నుంచి ఫిబ్రవరి 29,2024వరకు ప్రయోగాత్మకంగా స్టాపింగ్ కేటాయించారన్నారు. అలాగే చెన్నై సెంట్రల్ – షిర్డీ సాయినగర్ మధ్య తిరిగే వీక్లీ సూపర్‌ఫాస్ట్ రైలుకు సైతం సెప్టెంబర్ 6నుంచి 2024మార్చి 8వతేది వరకు స్టాపింగ్ కేటాయించార న్నారు. ప్రయాణీకుల రద్దీ కొనసాగితే ఈ రైళ్లకు శాశ్వతంగా స్టాపింగ్ కేటాయించే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## మోదలపల్లెలో ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ సేవలు

తవణంపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త:



మండలంలోని టి.పుత్తూరు గ్రామ సచివాలయ పరిధి లోని మోదలపల్లె గ్రామంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ సేవల కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా మోదలపల్లె గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ దాత్రేయ చౌదరి ఆధ్వర్యంలో ప్యామిలీ పిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో భాగంగా 104 వాహనం ద్వారా రోగులకు వైద్యసేవలందించారు. హెల్త్ అసిస్టెంట్‌లు నవనీత, శ్రీనివాసులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తవణంపల్లెలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

తవణంపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త:



తెలుగు వ్యవహారికి భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా మండల కేంద్ర తవణంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ ంను ఘనంగా నిర్వహిం చారు. అనంతరం విద్యార్థులచే పలు రకాల సాంస్కృతిక కార్యమాలను నిర్వహించారు. పాఠశాల హెచ్ ఎం శ్రీరంజని ఆధ్వర్యంలో జరిగిన పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెదురుకుప్పంను తిరుపతి జిల్లాలో చేర్చాలని నిరసన

వెదురుకుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త :



గంగాధర నెల్లూరు నియోజకవర్గం లోని వెదురుకుప్పంను తిరుపతి జిల్లాలో చేర్చాలని మండల కేంద్రంలో జనసేన, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని కూడలిలో పార్టీ జెండాలతో నిరసన వ్యక్తం చేసి, కూడలిలోని అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జీ పొన్నా యుగంధర్ మాట్లాడుతూ జిల్లా పునర్విభజనలో వెదురుకుప్పం మండలంకు తీవ్ర అన్యాయం జరిగిందని, తిరుపతికి సుమారు 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండలంను తిరుపతి జిల్లాలో కలుపకపోవడం ఏమిటని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, బిజేపి నాయకులు పాల్గొన్నారు.

## నాడు- నేడు పనులు పరిశీలించిన ఎంపీపీ, జడ్పీటిసి

వెదురుకుప్పం, ఆగస్టు 29 ప్రభాతవార్త



:మండలంలో పాఠశాలల ఆధునికీకరణలో భాగంగా జరుగుతున్న నాడు – నేడు పనులను మంగళవారం ఎంపీపీ బండి నాగరాణి,జడ్పీటిసి సభ్యులు చలం పాళ్యం సుకుమార్ పరిశీలించారు. మండలంలోని కొమర గ్గుంట సచివాలయం పరిధిలోని పాఠశాలల్లో జరుగుతున్న పనులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ద్రాక్షయాణి, మమత, ఎంపిటీసీ మునిచంద్రా రెడ్డి, నాయకులు మోహన్ రెడ్డి, రామయ్య,శివాజీ,బొజ్జారెడ్డి, ఇవోపిఆర్డీ పురుషోత్తం, డిడిఒ కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగుభాష...జాతీయక్రీడా దినోత్సవం.

పెద్దపంజాణి ఆగస్టు29 ప్రభాతవార్త :



మండలంలోని నాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలుగు మాతృభాషా దినోత్సవ,గిడుగు రామూర్తి పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాబూరెడ్డి మాట్లాడుతూ..గిడుగు రామూర్తి పంతులు ప్రాచీనభాష సామాన్యులకు అర్థంకాదని,వ్యవహారిక భాషలో తెలుగు సాహిత్యం ఉండాలని అప్పుడే సామాన్య ప్రజలకు సాహిత్యజ్ఞానం అందు బాటులోకి వస్తుందని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

– వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:



అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని వైసీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణం 22వ వార్డులో ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కార్యక్రమం నిర్వహించారు. అర్హత ఉండి ఎవరికైనా సంక్షేమ పథకాలు రాకపోతే ఇప్పిస్తామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట చైర్‌పర్సన్ నక్క భానుప్రియ, వైస్‌చైర్మన్ ఉమామహేశ్వరి, బాలయ్య, పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, జిల్లావైసీపీకార్యదర్శిచిట్టేటిహరికృష్ణ,కౌన్సిలర్లుపూజారిలక్ష్మీ, కళ్యాణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటగిరి-కోడూరు రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వండి

వెంకటగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:



వెంకటగిరి–కోడూరు రోడ్డు నిర్మాణానికి నిధులు ఇవ్వాలని ఎంపీపీ తమ్మిరెడ్డి తనూజారెడ్డి, వైసీపీ నేత శివారెడ్డిలు సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. నగిరికి సీఎం జగన్మోహన్‌రెడ్డి వచ్చిన సందర్భంగా వారు కలిసి ఎన్నో శతాబ్దాల చరిత్ర కలిగిన ఘోష ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చాలని కోరారు. వెంకటగిరిలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లేదని, అత్యవసర కేసులన్నీ తిరుపతి, నెల్లూరుకు వెళ్లవలసివస్తుందని తెలిపారు.ఎంపీపీ ఇచ్చిన పత్రాన్ని తీసుకుని సానుకూలంగా సీఎం జగన్మోహన్‌రెడ్డి స్పందించారు.

## వరి సాగులో వృధా ఖర్చులు పెట్టొద్దు : ఏడీఏ

వెంకటగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:



వరి సాగులో అనవసర ఖర్చుల వలన రైతులకు ఆదాయం తగ్గుతుందని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య తెలిపారు. వెంకటగిరి మండలం పెట్లూరు గ్రామంలో ఆత్మ పథకంలో ఏర్పాటు చేసిన రైతు శిక్షణలో ఆయన మాట్లాడారు. అనవసరపు ఖర్చుల వలన ఖర్చులతో పాటు భూముల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందన్నారు. వరిసాగులో విరివిగా పశువుల ఎరువు లేదా పచ్చిరొట్ట కలియదున్నుకోవాలని సూచించారు. పైరుపై కాంప్లెక్స్ ఎరువుల వాడకంతో పెద్ద ఫలితం ఉండదని చెప్పారు.వెంకటగిరి ఏడీఏ నాగార్జున సాగర్,ఏఈవో గోపికృష్ణ, సుధాకర్, ఆర్‌బీకే వ్యవసాయ సహాయకురాలు వరలక్ష్మీ, రైతులు పాల్గొన్నారు.

## పండ్లు, కూరగాయల పంటలకు అధిక రసాయనాలు వాడొద్దు

పెళ్లకూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :



పండ్లు, కూరగాయల సాగులో అధికంగా పురుగు మందులు, ఎరువులు వాడకం ప్రజల ఆరోగ్యానికి మంచిది కాదని తిరుపతి జిల్లా వనయవసాయ వనరుల కేంద్రం ఏడీఏ భాస్కరయ్య తెలిపారు. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు, కానూరు గ్రామాల్లో ఆత్మ సహకారంతో వనయవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రైతుల శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పంటలలో ఎకునకవగా మందులు, ఎరువుల వాడకం వలన ప్రజల ఆరోగ్యం, భూమి ఆరోగ్యం పాడవుతుందని తెలిపారు. కూరగాయల పంటలలో అంతరపంటలను సాగు చేసి పంటవ వైవిధనయం పెంచడం వలన చీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ఈ పంటల్లో జిగురు అట్టలు పెట్టడం, జీవరసాయన మందులు, జీవామృతం వంటివి స్ప్రే చేయడం వలన దిగుబడులు అధికంగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వనయవసాయ సహాయకురాలు దీపిక పాల్గొన్నారు.

## పూడేరులో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

నాయుడుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :



నాయుడుపేట మండలం పూడేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు అస్మాయిల్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో తెలుగు పండితులు విద్వాన్ రవికుమార్ గిడుగు రామమూర్తి గురించి వివరించారు. ఉపాధ్యాయులు అల్లెయ్య, సుబ్రహ్మణ్యం, మునిసుబ్బులు, జయరామయ్య, భాస్కర్, రవి, సుజాత, అనురాధ తదితరులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీ, గేయాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

సూళ్లూరుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :



ప్రాథమిక స్థాయి నుంచి విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూళ్లూరుపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.అనూష అన్నారు. మంగళవారం పట్టణంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట బార్ అసోసియేషన్ సభ్యులు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కృషి అభినందనీయం

కోట, ఆగస్టు 29 ప్రభాతవార్త :



గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ముస్లింల కోసం చేస్తున్న కృషి అభినందనీయమని కోట ఎంపిటిసి–2 షేక్ మొబిన్‌బాషా అన్నారు. మంగళవారం కోటలోని ఈద్గాకు ప్రహరీగోడ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మొబిన్‌బాషా మాట్లాడుతూ ఆర్డీఓ కిరణ్‌కుమార్ చొరవ తీసుకొని సొంత నిధులతో పనులు చేయిస్తున్నారని తెలిపారు. గత ఎన్నో సంవత్సరాల నుంచి ఈద్గాకు ప్రహరీగోడ నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నా ఫలించలేదన్నారు. ముస్లింల పరిస్థితి ఆర్డీఓకు వివరించడంతో స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇలియాజ్, సిరాజ్, ఇస్మాయిల్, యస్దానిబాషా, కోట మండల కోఆప్షన్ సభ్యులు మొహిన్‌బాషా, అంజర్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌బికెఆర్‌లో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

కోట, ఆగస్టు 29 ప్రభాతవార్త :




కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టిలో మంగళవారం ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. క్రీడా దినోత్సవాన్ని కళాశాల డైరెక్టర్ విజయ కుమార్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని చెప్పారు. కళాశాలలో ఉన్న క్రీడా ప్రాంగణంలో అన్ని వనరులు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయండి

కోట, ఆగస్టు 29 ప్రభాతవార్త :



తిరుపతి జిల్లాలోని మాదిగలకు ఇవ్వాల్సిన ఎస్సీ కార్పొరేషన్ నిధులను, సబ్సిడీ రుణాలను మంజూరు చేయాలని తిరుపతి జిల్లా ఎస్ఎంఆర్‌పిఎస్ కన్వీనర్ ఆత్మకూరు నాగేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక శ్యామసుందరపురంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆత్మకూరు నాగేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం మాదిగలకు ఎలాంటి రుణాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వెంకటసుబ్బయ్య, దయాకర్, రామకృష్ణ, రవి, నాగరాజు, పవన్‌కల్యాణ్, ఆత్మకూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కోటి సంతకాలు సేకరణ

కోట, ఆగస్టు 29 ప్రభాతవార్త : హిందూ దేవాలయాలు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో అన్యమతస్తులు, నిందితులను నియమించడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారని కోట మండల బిజెపి అధ్యక్షుడు సారంగం రమేష్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులుగా నేరచరిత్ర కలిగిన వారికి అవకాశం కల్పించడం హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే అన్నారు. కమిటీలో పూర్తిగా హిందువులను నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అన్ని దేవాలయాల వద్ద భక్తుల నుంచి కోటి సంతకాల కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.

## రైల్వే ట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

చిల్లకూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మండలంలోని ఓడూరు రైల్వే స్టేషన్ సమీపాన అండర్ బ్రిడ్జి వద్ద మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని గుర్తించారు. విషయం తెలుసుకున్న చిల్లకూరు ఎస్ఐ గోపాల్, సిబ్బందితో కలిసి మృతదేహాన్ని పరిశీలించగా అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేయడం జరిగింది. మృతుడికి 40 సంవత్సరాలు వుంటుందని, కాఫీ కలర్ టీషర్టు, గ్రేకలర్ ప్యాంట్ ధరించి వున్నాడు. కుడి చేతిపైన లవ్ సింబల్, ఎడమ చేతి మీద మమత అని పచ్చబొట్టు వుందని వారు తెలిపారు. మృతిని ఆచూకి తెలిసిన వారు చిల్లకూరు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం మృత దేహాన్ని గూడూరు ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు.

## ఘనంగా జాతీయ తెలుగు భాషా, క్రీడా దినోత్సవాలు

చిల్లకూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :



మండలంలోని పారిచర్లవారిపాలెం గ్రామంలో వున్న ఉన్నత పాఠశాల నందు మంగళవారం ప్రధానోపాధ్యాయులు బండ్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ తెలుగు భాషా, క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులు సరస్వతి దేవి అలంకరణ దుస్తులు ధరించి అందరిని అకట్టుకున్నాయి. తెలుగు భాషా ఉపాధ్యాయులు ప్రజేంద్ర రెడ్డి, నాగభూషణం, ఆదిలక్ష్మిలు, విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాస రచన పోటీలు, వేషధారణ పోటీలు నిర్వహించారు. అదే విధంగా తూర్పు కనుపూరు గ్రామంలో వున్న నవనీత ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్ నందు పిఈటి కోదండరామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సరస్వతి దేవి అలంకారం, మరికొన్ని అలంకారంలో విద్యార్థులను తీర్చిదిద్దారు. ఈ కార్యక్రమంలో చందనవధన, శివరామరెడ్డి, వివి కుమార్, చంద్రశేఖర్, రాఘవయ్య, సుగుణమ్మ, శ్రీనివాసులు, సురేంద్ర, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాములమిట్ట పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం

తడ, ఆగస్టు 29, ప్రభాతవార్త



తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం తడ మండలం పాముల మిట్ట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు విచిత్ర వేష ధారణలో అలరించారు. తెలుగు భాషా ప్రాముఖ్యాన్ని తెలిపే పాటని ప్రధాన ఉపాధ్యాయుడు ఉస్మాన్ భాషా రచించగా పిల్లలు ఆలపించారు. ఉపాధ్యాయిని లక్ష్మి సహకరించారు. అనంతరం చిన్నారులకు విద్యాశాఖ వారి ప్రశంసాపత్రాలు అందజేసారు.

## తొలగించిన ఓట్లపై ప్రత్యేక అధికారి పరిశీలన

తడ, ఆగస్టు 29, ప్రభాతవార్త



తమ మండలంలోని పలు గ్రామాలలో గత ఏడాది జనవరి లో తొలగించిన ఓట్ల పరిశీలన చేస్తున్నారు. సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిగా నియమితులైన తిరుపతి జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద రావు, స్థానిక రెవెన్యూ అధికారులతో కలిసి పర్యటించారు. తడ, చేనిగుంట, తడ కండ్రిగ, కారూరు తదితర గ్రామాల్లో ఆయన తొలగించిన ఓట్ల గురించి క్షేత్రస్థాయిలో ఆరా తీశారు.

## శివయ్య సేవలో మంత్రి పూజలు



**శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలను రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మంగళవారం జరుపుకున్నారు. మంత్రి రాక సందర్బంగా ఆలయ పరిపాలనా భవనం వద్ద శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తనయ బియ్యపు పవిత్రారెడ్డి స్వాగతం పలికారు.ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు ఆదేశాలతో ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం నాయుడు, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్‌లు పర్యవేక్షించారు. పవిత్రారెడ్డి వారికి ప్రత్యేకంగా సత్కరించారు.

## రాముల వారి మందిరంలో ధ్వజస్థంభం ఏర్పాటు



**శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తి మండలం కలవగుంట పంచాయతీ లోని కోట గ్రామంలో రాములవారి మందిరం వద్ద మంగళవారం ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు.రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలంఒ నూతన ధ్వజస్థంభాన్ని ఏర్పాటుకు పూజలు నిర్వహించారు. మండలం లోని గ్రామాల్లో ధార్మికత వెల్లి విరుస్తుంది.ఈ నేపథ్యంలో ధ్వజస్థంభం ప్రతిష్ట సందర్భంగా హోమాలు నిర్వహించారు.ఈ పూజల్లో మాజీ గున్నేరి సర్పంచ్, పారిశ్రామిక వేత్త, తెలుగుదేశం నాయకుడు బొల్లినేని జగన్నాధం నాయుడు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ప్రతిష్ట కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచికూడ భక్తులు హాజరయ్యారు.

## భక్తి శ్రద్దలతో పవిత్రాల సమర్పణ

శ్రీకాళహస్తిరూరల్,ఆగస్టు 29 ప్రభాతవార్త :



శ్రీకాళహస్తి మండలం తొండ మాన్‌పురంలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో టిటిడి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న పవిత్రోత్స వాల్లో భాగంగా మంగళవారం భక్తి శ్రద్దలతో పవిత్రాలను సమర్పించారు. టిటిడి పర్యవేక్షణలో నిర్వహిస్తున్న ఆలయంలో ధార్మిక కార్యక్రమాలను టిటిడిలాగే నిర్వహిస్తు న్నారు. ఏర్పాట్లును ఆలయ ఇన్స్‌పెక్టర్ రవికుమార్‌రెడ్డి పర్యవేక్షించారు. కాగా ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ఎంఎల్‌ఏ తనయ బియ్యపు పవిత్రారెడ్డి విచ్చేసి దర్శించుకున్నారు. ఈమెకు గ్రామసర్పంచ్ బర్రె హేమ భూషణ్‌రెడ్డి, గ్రామ్తులు స్వాగతం పలికారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి,కేశవులురెడ్డి, డాక్టర్ నారాయణరెడ్డి, హరికృష్ణ, హరినాథ్‌రెడ్డి,విజయకుమార్

## వచ్చే నెల 1 నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం : బొజ్జల

శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :



వచ్చే నెల 1వ తేదీ నుంచి భవిష్యత్తుకు గ్యారెంటీ క్యార్యక్రమాన్ని సుమారు 45రోజుల పాటు నిర్వహించనున్నట్లు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జి బొజ్జలవెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు విజయ కుమార్ ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ బాబు ష్యూరిటీ కార్యక్రమంపై ఎన్టీఆర్ భవన్‌లో క్లష్టర్, యూనిట్, బూత్, మండల అధ్యక్షులు ముఖ్య నాయకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ 45రోజుల పాటు నియోజకవర్గంలో నిర్వహించే కార్యక్రమంలో ఎలా పనిచేయాలో దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ స్థాయి క్లష్టర్, యూనిట్, బూత్, మండల అధ్యక్షులు, ముఖ్యానాయకులు పాల్గొన్నారు.

## తెలుగుభాష గొప్పతనం... ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి

తొట్టంబేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త



తెలుగుభాష గొప్పతనం గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని విశ్రాంత ఉపాధ్యాయులు విద్వాన్ గురునాథం, అన్నపూర్ణలు అన్నారు. తెలుగుభాషా దినోత్సవం సందర్బంగా స్థానిక తెలుగుగంగ కాలనీలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ఉపాధ్యక్షులు దీనదయాల్ అధ్యక్షత వహించగా ఐక్యూఏసి కోఆర్డినేటర్ మాలతిగేబ్రియల్ ముఖ్యఅతిధులుగా విచ్చేశారు. తెలుగుశాఖ అధ్యక్షుడు పద్మప్రియ అధ్యక్షత వహించారు. ఈసందర్బంగా కళాశాల ఉపాధ్యాయులు దీనదయాల్ మాట్లాడుతూ తెలుగుభాష గొప్పతనాన్ని వివరించారు. అతిధి గురునాథం ప్రాచీన సాహిత్యం నుంచి ఆధునిక సాహిత్యం వరకు తెలుగు పద్యమాధుర్యాన్ని అవధాన కళను గురించి విద్యార్థినులకు వివరించారు. మరో అతిధి ఆవలకొండ అన్నపూర్ణ మాట్లాడుతూ ఎన్ని భాషలైనా నేర్చుకోవాలని కానీ తెలుగుభాషను మర్చిపోవద్దని విన్నవించారు. తెలుగుశాఖధ్యక్షురాలు డాక్టర్ పి.కుమారినీరజ మాట్లాడుతూ తెలుగుభాషా దినోత్సవం జరుపుకోవడానికి కారణాన్ని, గిడుగు జీవన ప్రస్థానాన్ని వివరించారు. తెలుగుభాషా వారోత్స వాల్లో భాగంగా ఈనెల 23వ తేదీ నుంచి జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు అతిధులు చేతులమీదుగా బహుమతులు అందించారు. అనంతరం అద్యాపకులు అతిధులను దుశ్శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో చిరంజీవి, నరసింహారావు, శ్రీరాములు, పద్మమాలిని తదితరులు పాల్గొన్నారు.

## ఆక్స్‌ఫోర్డు పాఠశాలలో క్రీడాదినోత్సవం

శ్రీకాళహస్తి,ఆగస్టు 29 ప్రభాతవార్త :



ఆక్స్ ఫోర్డు విద్యాసంస్థల్లో మంగళవారం తెలుగుభాషా దినోత్సవం, క్రీడాదినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా విద్యార్థులను సంప్రదాయ దుస్తులను ధరించి పాఠశాలకు హాజరై తెలుగుదనానికి అద్దం పట్టే విధంగా ఏర్పాటు చేసారు.ఈ సందర్బంగా పాఠశాల కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూధనరెడ్డి మాట్లాడుతూ తెలుగుభాష లోని తియ్యదనాన్ని వివరించారు ఈ సందర్భంగా పరుగు పందెములలో విజేతలైన చిన్నారులకు బహుమతులను అందించి ప్రోత్స హించారు.ఈ కార్యక్రమాల్లో వైస్ ప్రిన్సిపల్ అనిల్‌కుమార్, ఇంచార్జి సత్యవతి,ప్రైమరి ఇన్‌చార్జి ప్రశాంతి,వ్యాయామ ఉపాధ్యాయుడు నేతాజీ పాల్గొన్నారు.

## పేట పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం

ఏర్పేడు (శ్రీకాళహస్తి రూరల్), ఆగస్టు 29 ప్రభాతవార్త :



తెలుగుభాషా దినోత్సవ వేడుకలను మంగళవారం పాపానాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగుభాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు తిరుపతి డివిజన్ విద్యాశాఖ ఉప అధికారి ఎం.ఆనంద్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.జయకుమార్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో వివిధ పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ప్రశంసా పత్రాలను, బహుమతులను ఆనందరెడ్డి అందించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ లలిత కరుణాకర్, మాజీ సర్పంచ్ తంబా సుబ్రమణ్యం పాఠశాల ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యుగపురుషుడుకి అరుదైన గౌరవం

శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :



యుగపురుషుడికి అరుదైన గౌరవం దక్కిందని రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రమణ్యం అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సినిమా రంగంలోను, రాజకీయాలలోను చెరగని ముద్ర వేసిన దివంగత నందమూరి తారకరామారావు శతజయంతి సందర్భంగా ఆయన సమాజానికి అందించిన సేవలకు స్మారకార్థంగా ఎన్టీఆర్ పేరుపై రూ.100 నాణెంను రాష్ట్రపతి ద్రౌపదీముర్ము ఆవిష్కరించడం అభినందనీయం అన్నారు.

## వ్యక్తి అనుమానాస్పద మృతి

ఏర్పేడు (శ్రీకాళహస్తిరూరల్),ఆగస్టు 29 ప్రభాతవార్త :



ఏర్పేడుమండలం చెన్నం పల్లి గ్రామంలో ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సమాచారం అందింది. మంగళవారంజరిగిన ఈ సంఘనటకు సంబంధించి ఏర్పేడు సిఐ శ్రీహరి అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.వడమాల పేట మండలం కల్లూరు దళితవాడకు చెందిన బాబు(45)చెన్నం పల్లికి చెందిన మునిరెడ్డి ఇద్దరు స్నేహితులు. మునిరెడ్డి వంటరిగా ఉంటున్నారు. ఆతని కుమార్తెకు వివాహం కాగా తనయుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వివరించారు.

## బాలికల ఉన్నత ప్లస్‌టు పాఠశాలకు క్రీడా ప్రతిభా అవార్డు



**రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త:** రేణిగుంట బాలికల ప్లస్‌టు పాఠశాలకు అతి ప్రతిష్టాత్మకమైన క్రీడా ప్రతిభా అవార్డు అభించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్‌స్కూల్ ఎడ్యుకేషన్, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ పాఠశాలను అవార్డుకుఎంపిక చేసింది. జిల్లాలో ఐదు పాఠశాలలకు అవార్డులు రాగా రేణిగుంట పాఠశాల నాలుగో స్థానం దక్కించుకుంది. డీఈవో శేఖర్, సీఈవో మురళీకృష్ణ రెడ్డి, ఏవో సయ్యద్, అవార్డును ప్రధానోపాధ్యాయురాలు విష్ణువర్ధనం, పీడీ రేఖారాణికి అందజేశారు. పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

## నేర చరితులకు స్థానం కల్పించవద్దు : బీడీ బాలాజీ

రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో నేర చరిత్ర ఉన్న వారికి స్థానం కల్పించకూడదని బీజేపీ ఓబీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు బీడీ బాలాజీ డిమాండ్ చేశారు. మన దేవాలయం మన హక్కు అనే నినాదంతో రేణిగుంట బస్టాండ్ సర్కిల్ వద్ద మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆదేశాల మేరకు, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్ సూచనలతో టీటీడీ పాలక మండలిలో నేర చరిత్ర ఉన్న వారికి స్థానం కల్పించకూడదంటూ సంతకాల సేకరణ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, రాజా రాయల్, వేణు, శివకుమార్, కిషోర్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటికి మీ బొజ్జల

**రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త:** మీ ఆశీర్వాదం కోసం మీ ఇంటికి మీ బొజ్జల కార్యక్రమంలో భాగంగా మంగళవారం టీడీపీ శ్రేణులతో కలసి శ్రీకాళహస్తి నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితరెడ్డి రేణిగుంట మండల ఎల్లమండ్యం పంచాయతీలో విస్తృతంగా పర్యటించారు. తెలుగుదేశం పార్టీని గెలిపించి సుధీర్‌రెడ్డిని ఎమ్మెల్యే చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ నేతలు చంద్రారెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, చిన్నరెడ్డి, మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ రూట్ మార్చాలి

**రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త:** రైల్వేశాఖ చెన్నై, తిరుపతి రైల్వే మార్గాన్నిరేణిగుంట మండలం తూకివాకం పంచాయతీ గువ్వల కాలనీ దెబ్బ తినకుండా రూటు మార్చాలని డిమాండ్‌చేస్తూ వామపక్షాలు, గిరిజన సంఘాలు తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. ధర్నా చేసిన వారిలో సీపీఎం పార్టీ నాయకులు వెంకటరమణ, కుప్పస్వామి, నరసింహారెడ్డి, సీపీఐ పార్టీనాయకులు మోహన్‌రెడ్డి, రజాక్, గోవింద, భాను చందర్, హరి, సెల్వ, రసూల్, కేవీపీఎస్ మండల కార్యదర్శి కాన్జేరి సెల్వరాజ్, ఆంధ్రప్రదేశ్ ఎరుకల ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు దేవరకొండ శంకర్‌రావు, గరిక శ్రీనివాస రావు, పాలపర్తి ఆదినారాయణ, మేకల సురేష్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాథ్, నక్కల సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు వేలు మురుగన్, శ్రీ వెంకటేశ్వర నక్కల సేవా సంఘం అధ్యక్షుడు ఆలీబాబా, వేలు, సురేష్, గిరిజ, లత, గులాబి, అయేష, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బిసిఎం స్కూల్‌లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 29 ప్రభాతవార్త:** స్థానిక మంగళంలోని బాలచంద్ర మెమోరియల్ స్కూల్(బిసిఎం స్కూల్) నందు మంగళవారం తెలుగు భాషా దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల వ్యవస్థాపకుడు కృష్ణమూర్తినాయుడు తెలుగు భాష ప్రాముఖ్యత, తెలుగు భాష గొప్పదనం,తెలుగు భాషా పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు.ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ బాలమురళి,కరస్పాండెంట్ ప్రియ,ప్రిన్సి పాల్ సుకన్య,ఉపాధ్యాయులు,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాలుపంచుకోవడం జరిగింది.

## 'వ్యవహారిక భాష' కోసం పోరాడిన యోధుడు గిడుగు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 29 ప్రభాతవార్త:** తెలుగు వ్యవహారిక భాష కోసం పోరాడిన యోధుడు గిడుగు రామమూర్తి పంతులని ఏపిఎస్‌ఆర్టీసీ ఇన్‌ఛార్జ్ జిల్లా ప్రజా రవాణా అధికారి(డిపిటిఒ) టి.జితేంద్రనాథ్‌రెడ్డి కొనియాడారు. మంగళవారం గిడుగు జయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకోవాలని నిర్ణయించిన కారణంగా స్థానిక జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్‌మేనేజర్‌భాస్కర్,డిప్యూటీచీఫ్‌మెకానికల్‌ఇంజనీర్‌నరసింహులు,పర్సనల్‌ఆఫీసర్ పార్ధసారథి,పిఆర్‌ఒ కృష్ణారెడ్డి,ఆఫీస్ సిబ్బంది,సెక్యూరిటీ,వివిధ యూనియన్ రీజనల్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాయలవారి పాలన పవన్‌తోనే సాధ్యం!



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 29 ప్రభాతవార్త:** విజయనగర సామ్రాజ్య నేత,దక్షిణ భారతదేశ పాలకులు శ్రీకృష్ణదేవ రాయల వారి పాలన తిరిగి ఏపి ప్రజలు చూడాలంటే జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌తోనే సాధ్యమని కాపు సంక్షేమ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బత్తిన మధుబాబు ఆశాభావం వ్యక్తంచేశారు.మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన నాయకులు హిమవంత్ రాయల్, దేవా, మహేష్, హరి, తదితరులతో కలిసి మాట్లాడుతూ తమ సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు చేగొండి హరిరామ జోగయ్య ఆదేశాల మేరకు మీడియా ముందుకు రావడం జరిగిందన్నారు.గతంలో లీలామహల్ కూడలిలో ఉన్నటువంటి రాయలవారి విగ్రహాన్ని గరుడ వారధి నిర్మాణం సాకుతో మున్సిపల్ పార్కులో ఒక మూలన పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.త్వరలో రానున్న పవన్ జన్మదినాన్ని పురస్కరించుకుని భవన నిర్మాణ కార్మికులకు అన్నదానం, వికలాంగులకు వీల్ ఛైర్స్,విద్యార్థులకు కావలసిన విద్యా సామాగ్రి అందచేస్తామని తెలిపారు.జన్మదినం అంటే..సంబరాలు చేసుకోవడం కాదు,సహాయం చేయడమని జనసేన భావాలను తెలియచేశారు.

## మాతృభాషపై పట్టుతోనే పరభాషలు సులభంగా నేర్చుకోవచ్చు



**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఆగస్టు 29 ప్రభాతవార్త:** తేనె లాంటి తీయని భాష మన తెలుగు భాషని,మాతృభాష అంటే కన్నతల్లి అని,అలాంటి మాతృభాషపై పట్టు సాధించిన ప్పుడే..పర భాషలను సులభంగా నేర్చుకోవడానికి వీలుగా ఉంటుందని తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బి.మునికృష్ణనాయుడు అభిప్రాయపడ్డారు. మంగళవారం తెలుగు భాషా దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక ఆర్‌ఎస్.మాడవీధిలోని నగరపాలక ఉన్నత పాఠశాల నందు భాషా మహోత్స వాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేవతి,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంఘం ఏపీబీఎస్‌ఈఎఫ్ వినతిపత్రం

పుత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:



నగరి నియోజకవర్గంలో విద్యాదీవెన కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ భవిత ప్రత్యేక ఉపాధ్యా యుల సంఘం తరపున ఏపీబీఎస్‌ఈఎఫ్ అసోసియేటెడ్ ప్రెసిడెంట్ నాగరాజు ముఖ్యమంత్రిని కలసి వినతిపత్రం అందజేశారు. డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీలో మెరిట్ రోస్టర్ ద్వారా ఎంపిక కాబడి ప్రస్తుతం కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న అందరిని రెగ్యులర్ చేసి ఆదుకోవాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు, తిరుపతి జిల్లాల భవిత ఉపాధ్యాయులు, ఏపీబీఎస్‌ఈఫ్ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుభాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు



**పుత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాలకృష్ణాపురం తెలుగు సాహితి మూర్తులు 100 మంది చిత్రపటాలను గోపాలకృష్ణాపురం ఉన్నత పాఠశాలకు తెలుగు ఉపాధ్యాయులు గోపి విరాళంగా ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఎస్.సుబ్బరాయన్ మాట్లాడుతూ వ్యావహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు రామూర్తి జయంతిని తెలుగు భాషాదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల గురునాథం, విజయకుమారి, శేఖర్, శివ, సుదర్శన్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్లకు మరమ్మతులు చేయండి

సత్యవేడు, ఆగస్టు 29 ప్రభాతవార్త:



సత్యవేడు మేజర్ పంచాయతీలోని నేతాజీ రోడ్డు, ఊత్తుకోట రోడ్డులో ఏర్పడినటువంటి గుంతలకు శాశ్వత ప్రాదిపదికన నిర్మాణం చేపట్టాలని కోరుతూ మంగళవారం మండల భాజపా అధ్యక్ష్యుడు గెడి మునిప్రతాప్ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ మోర్చాఅధ్యక్ష్యుడు మునికృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి వాసు, ఓబిసి మోర్చా జిల్లా ఎగ్జిగ్యూటివ్ మెంబర్ వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి అధికారులకు వినతిపత్రం అందజేశారు. అలాగే పాలగుంట బస్టాండ్ మలుపు వద్ద వేగనిరోధకాలను యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని కోరారు. ఇకనైనా ఆర్ అండ్‌బిఅధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు, వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని విన్నవిం చారు.

## బోరు, బావి వున్న ప్రతి రైతుకు సబ్సిడీపై డ్రిప్

**చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** వ్యవసాయ భూమిలో బోరు, బావి కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు మండల ఉద్యానవన శాఖ అధికారి శైలజ తెలిపారు. మండల పరిధిలోని పనపాకంలో డ్రిప్ ఇరిగేషన్‌లో వేసుకున్న మామిడి తోటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బోరు, బావి వున్న ప్రతి రైతు డ్రిప్ తప్పనిసరి వేసుకోవాలన్నారు. అదేవిధంగా కలుపు సమస్యను, కూలీల ఖర్చును తగ్గించుకోవచ్చన్నారు. దరఖాస్తుదారులు రైతు భరోసా కేంద్రాలను సంప్రదించాలని కోరారు.

# తిరుపతి డివిజన్

## వేటూరి ప్రభాకర్‌శాస్త్రి వర్ధంతికి నివాళులు అర్పించిన...



రాయలసీమ రంగస్థలి కళాకారులు

**తిరుపతి (విద్య), ఆగస్టు 29 ప్రభాతవార్త :** ప్రముఖ సాహితీవేత్త రచయిత వేటూరి ప్రభాకర్ శాస్త్రి 73వ వర్ధంతి సందర్బంగా తిరుపతి శ్వేతా భవనం ఎదురుగా ఉన్న వారి విగ్రహానికి రాయలసీమ రంగస్థలం కళాకారులు ఘనంగా పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు గుండాల గోపినాథ్ రెడ్డి, బిజెపి నాయకులు టి. సుబ్రమణ్యం రెడ్డి, జయప్రకాష్, అక్కిపల్లి మునికృష్ణ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు గడువులోపు పూర్తి చేయాలి



**తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు గడుపు లోపు పూర్తి చేయాలని స్మార్ట్ సిటి ఎండి, నగర పాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పురోగతిపై సమావేశ మందిరంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు పనులు ఏ మేరకు జరిగాయని, ఇంకా ఎంత మిగిలి వుందని, ఎందుకు ఆలస్యం అవుతున్నాయనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో సూపరింటెం డెంట్ ఇంజినీర్ మోహన్, జనరల్ మేనేజర్ చంద్రమౌళి, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, డిఈలు దేవిక, మోహన్, ఏఈకామ్ ప్రతినిధి బాలాజీ, అప్కాన్ ప్రతినిధి రంగస్వామి, ప్రాజెక్టుల కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు బాషా, క్రీడా దినోత్సవ సంబరాలు

నారాయణవనం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

పరమేశ్వరమంగళ ంలోని శ్రీ చైతన్య స్కూల్ బ్రాంచ్ 2లో మంగళవారం తెలుగు భాషా, క్రీడా దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయురాలు కె సుధ వారి ఉపాధ్యాయ బృందంతో కలిసి ముందు రోజు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు క్రీడల్లోను పాల్గొనాలని కోరారు. దీంతో భౌతికంగాను, మానసికంగాను ఎదిగి ఉన్నత స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొనే అవకాశాలు కలుగుతుం దన్నారు. అనంతరం గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల తిరుపతి జోన్ ఎజిఎం సురేష్, డీన్ సంతప్‌కుమార్, సౌమ్య, నాగేష్, పిఇటి మహాదేవ్, అకాడమిక్ కో ఆర్డినేటర్ బాలాజీ, తెలుగు ఉపాధ్యాయులు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 31న జిల్లా స్థాయి జనరల్ బాడీ సమావేశం

**నగరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ఈ నెల 31వ తేదీ జిల్లాలోని పీఈటీలు, పీడీలు, ఏపీఆర్ఎస్, ఏపీఎస్ డబ్ల్యు ఆర్,కేజీబీవీఎస్‌లకు జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్నట్లు డీఈవో విజయేంద్రరావు, స్కూల్ గేమ్స్ సెక్రటరీ సురేష్‌బాబు సోమవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. చౌడేపల్లి, విజయవాణి రెసిడెన్షియల్ పాఠశాలలో 31వ తేదీ ఉదయం 8 గంటలకు పీడీ రామచంద్ర అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు,పీఈటీ,పీడీలనుఈసమావేశానికితప్పక హాజరు కావాలన్నారు.

## సిరిడ్స్ బదిరి పాఠశాల విద్యార్థులకు అన్నదానం



**నగరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** నగరి మున్సిపాలిటీ, ఏకాంబరం కుప్పంకు చెందిన ప్రభాకరన్ సతీమణి స్వాతి జన్మదినాన్ని పురస్కరించుకుని మానసిక వికలాంగత్వంతో బాధపడుతున్న పిల్లలకంటూ ప్రత్యేకంగా నడుస్తున్నసిరిడ్స్ పాఠశాలలో దాదాపు 50 మంది పిల్లలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేసి వారిమధ్య తమ జన్మదినాన్ని జరుపుకున్నారు.కార్యక్రమంలో దాత స్వాతి కుమారులు రోహిత్, దినేష్, కుటుంబ సభ్యులు పార్థిబన్, విజయ్, రవి, ఢిల్లీ, దయాళన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుర పాఠశాలకు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు

వడమాలపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:



స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2023-24 విద్యా సంవత్సరానికి గాను స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. గత విద్యాసంవత్సరంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల క్రీడల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల్లో సాధించిన విజయాలను లెక్కలోకి తీసుకున్న అధికారులు ఈ అవార్డును ప్రకటించడం జరిగింది. మంగళవారం తిరుపతి శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో డీఈవో శేఖర్ పాఠశాల పీడీ చంద్రశేఖర్ రాజును సన్మానించి అవార్డును అందజేశారు. సెట్విన్ సీఈవో మురళీకృష్ణ, శాంతారెడ్డి, శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ చీఫ్‌కోచ్ సయ్యద్, తిరుపతి జిల్లా స్కూల్‌గేమ్ సెక్రటరీ విజయకుమారి, పీడీలు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాష దినోత్సవం

వడమాలపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:



తెలుగుభాష దినోత్స వాన్ని మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. గిడుగు రామమూర్తి 160 జయంతి సందర్భంగా మాతృభాష వారోత్స వాలను నిర్వహించారు. వడమాలపేట హైస్కూలు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎస్వీ పురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన అష్టావధానం, భువన విజయం నాటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఎంఈవోలు పద్మావతి, తులసిరాం, ప్రధానోపాధ్యాయులు వెంకట్‌నాయుడు, కారుణశ్రీ, రఘురామయ్య, తెలుగు ఉపాధ్యాయులు నాగరాజు, వెంకటరమణ, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే మహిళాభివృద్ధి

వడమాలపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మహిళలు అభివృద్ధి సాధించగలుగుతారని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ మహిళా ప్రధాన కార్యదర్శి లక్ష్మిప్రసన్న పేర్కొన్నారు. మంగళవారం మండలం లోని సీతారామపురం గ్రామంలో మహాశక్తి పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ధనంజయనాయుడు, వెంకటయ్య, భాస్కర్ నాయుడు, హరి, దేవరాజులునాయుడు,శివరాయల్,శోభనాద్రియాదవ్,వెంకటేశ్వరరావు, అదెయ్య, మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవకుళమాత ఆలయంలో నేటి నుండి శ్రీలక్ష్మీనారాయణ యజ్ఞం

తిరుపతిరూరల్, ఆగస్టు29 ప్రభాతవార్త: లోక సంక్షేమం కోసం పేరూరు బండపై వెలసిన శ్రీవకుళమాత ఆలయంలో ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ 1వ తేదీ వరకు శ్రీలక్ష్మీనారాయణ యజ్ఞం నిర్వహిస్తున్నట్లు టిటిడి అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 30న సాయంత్రం 5నుండి రాత్రి 8గంటల వరకు యజ్ఞానికి అంకురార్పణ నిర్వహిస్తారు. ఆగస్టు 31న ఉదయం సరస్వతి నవగ్రహ సుదర్శన హోమాలు, సాయంత్రం దీపోత్సవం చేపడతారు. సెప్టెంబర్ 1న లక్ష్మీపూజ, కుంకుమార్చన, మహాపూర్ణాహుతి జరగనున్నాయి.

## విషయ పరిజ్ఞానతోనే పాలన దక్షత సుసాధ్యం

తిరుపతిరూరల్, ఆగస్టు29 ప్రభాతవార్త:



విషయ పరిజ్ఞానంతో పరిపాలన దక్షత సాధ్యమని విషయ పరిజ్ఞాన నిపుణులు, తుమ్మలగుంట పంచాయతీ కార్యదర్శి మధుసూదన్ తెలిపారు. ప్రజలకు మరెన్ని సేవలు అందించటానికి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబందించి 1200మంది గ్రేడ్ 5,4,3,2,1 పంచాయతీ కార్యదర్శులకు 6రోజుల శిక్షణా కార్యక్రమాన్ని విస్తరణ శిక్షణా కేంద్రంలో విషయ పరిజ్ఞాన నిపుణులతో నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణా కార్యక్రమాలు ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 30వ తేదీ వరకు ఐదు బ్యాచ్‌లుగా విభజించి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాజశేఖర్‌రెడ్డి, డిఎల్‌పిఓ రూపరాణి తదితరులు పాల్గొన్నారు.

## మీ సమస్యలు మావి : పవిత్రరెడ్డి

రేణిగుంట, ఆగస్టు 29 ప్రభాతవార్త:



ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి వెంటనే పరిష్కరిస్తున్న గొప్ప నేత ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అని వైసీపీ మండల ఇన్‌ఛార్జి పవిత్రరెడ్డి అన్నారు. రేణిగుంట పట్టణం గణేష్ నగర్‌లో జరుగుతున్న జాతరకు బియ్యపు పవిత్రరెడ్డి మంగళవారం ముఖ్య అతిథిగా వచ్చారు. జాతర నిర్వాహకులు ఆమె స్వాగతం పలికి ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. జాతరకు వచ్చిన వారిలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సుజాత, తిరుపతి జిల్లా ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు రసూల్ అహ్మద్, రేణిగుంట వైసీపీ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, మండల మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదిర్, ఎంపీటీసీలు శశికిరణ్, సుందర మూర్తి, పట్టణ ముస్లిం మైనారిటీ ఉపాధ్యక్షుడు షబ్బీర్ అహ్మద్, ఇరానీ ఖాదర్, వైసీపీ సీనియర్ నేతలు దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాయకత్వ లక్షణాలపై విజన్ బిల్డింగ్ శిక్షణ

**చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** సమాఖ్యలోని సంఘ సభ్యుల నాయకత్వ లక్షణాలపై 4 రోజుల పాటు విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిఆర్‌డిఏ పిడి ఎ.డి.జ్యోతి తెలిపారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం 60 గ్రామ సమాఖ్యల ప్రతినిధులకు, 7 జిల్లాలకు చెందిన డిపిఎం ఐబిలు, ఏపిఎంలకు శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంచి సంఘం, గ్రామ సంఘం, ఆదర్శ సంఘాలపై వివరించారు. అదేవిధంగా సెర్ప్ డిపిఎం వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ సంఘ సభ్యులలో విజన్, గ్రామాలలో కనీస అవసరాలు, ఆదర్శవంతమైన గ్రామాల స్థితిగతులపై వివరించారు. గ్రామాలలని వనరులపై చార్ట్‌ల ద్వారా వివరించారు. ఏరియాకోఆర్డినేటర్‌డిపిఎంఐబి ఎన్.మాదవి, ఏపిఎం సరిత, సిసిలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్లు, కూరగాయ పంటలకు అధిక రసాయనాలు వాడొద్దు

– జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య



**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పండ్లు, కూరగాయల సాగులో అధికంగా పురుగు మందులు, ఎరువులు వాడకం ప్రజల ఆరోగ్యానికి మంచిది కాదని తిరుపతి జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు, కానూరు గ్రామాలలో ఆత్మ సహకారంతో వ్యవసాయ, ఉద్యాన శాఖలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన రైతుల శిక్షణలో ఆయన మాట్లాడుతూ ఈ పంటలలో ఎక్కువగా మందులు, ఎరువులు వాడకం వలన ప్రజల ఆరోగ్యం, భూమి ఆరోగ్యం పాడవుతుందని చెప్పారు. కూరగాయ పంటలలో అంతర పంటల సాగు చేసి పంటల వైవిధ్యం పెంచడం వలన చీడల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. ఈ పంటలలో జిగురు అట్టలు పెట్టడం, జీవరసాయన మందులు, జీవామృతం వంటివి స్ప్రే చేయడం వలన దిగుబడులు అధికంగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వ్యవసాయ సహాయకురాలు దీపిక పాల్గొన్నారు.



## మరో ఇద్దరు సభ్యులు ప్రమాణం

**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పాలకమండలిసభ్యులుగా మిలింద్‌కేశవ్‌నర్వేకర్, సౌరభ్‌బోరా ప్రమాణస్వీకారం చేశారు. మంగళవారం ఉదయం వీరిచేత టిటిడి జెఈఓ వీరబ్రహ్మం ప్రమాణస్వీకారం చేయించారు. తిరుపతి నగరపాలక సంస్థ ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

## నిందితులకు రెండేళ్ళ కరాగార శిక్ష

**శ్రీకాళహస్తిరూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామానికి చెందిన చంద్రయ్య కుమారుడు అంగడల మర్రెయ్య(35) 2021 జనవరి 11వ తేదీన పిర్యాదుదాడుడైన పొలానికి వెళ్ళి పొలం పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా ఊరందూరు చెరువు వద్ద పిర్యాదుదారుడు రోడ్డుపై నడుచుకుంటూపె వస్తుండగా ఎపి 39 ఎస్ 2940 నంబర్ గల కారు పిర్యాదుదారుడి వద్దకు వచ్చి కారు నుంచి ఎ–1గా ఉన్న చిట్టేటిసుబ్రమణ్యం దిగి పిర్యాదుదారుడిని తనతో కారులో తెచ్చుకున్న ఒక సూరికత్తి తీసి చంపాలన్న ఉద్దేశ్యంతో పిర్యాదుదారుడి గొంతుపై దాడిచేయగా అతను తప్పించుకోవాలని పక్కకు పోగా ఆతని కుడిచెవికి మద్యలో కత్తితో పొడిచి రక్తగాయం కల్పించాడు. కారును ఎ–1 స్నేహితుడైన ఎ–2 అంకయ్య అలియాస్ అంజి నడుపుతూ ఎవరైన అడ్డు వస్తే కారుతో తొక్కించి చంపేస్తానని బెదిరించడంతో అక్కడ నుంచి ఇరువులు వెళ్ళి పోగా దీనిపై 2021 జనవరి 11వతేదీన శ్రీకాళహస్తిరూరల్ పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఎస్ఐ కె.ఈశ్వరయ్య క్రైంనంబర్ 5/2021 యు/ఎస్ఈసి 341, 307, 279, 506 ఐపిసి రెడ్‌విత్ 34 ఐపిసి మేరకు కేసు నమోదు చేసిన మరుసటి రోజే అనగా 12.01.2021వ తేదీన తొండమనాడు ఆర్చీ వద్ద ఇద్దరు ముద్దాయిలను అరెస్టుచేసి వారి వద్ద నుంచి కారును స్వాధీనం చేసుకోవడంతోపాటు ఒక సూరికత్తిని స్వాధీన పరుచుకుని రిమాండ్‌కి తరలించి కోర్టు ముందు సెక్షన్ 341,307, 279, 506 ఐపిసి, రెడ్ విత్ 34 ఐపిసి మేరకు ఛార్జ్ షీట్ వేయగా అసిస్టెంట్‌సెషన్ జడ్జి బి.బేబీరాణి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అయిన జి.శేఖర్, రూరల్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్ సమక్షంలో వాదోపవాదాలు విన్న న్యాయమూర్తి ఎ–1 చిట్టేటి సుబ్రమణ్యం, ఎ 2 అంజెరయ్య అలియాస్ అంజి పై నేరం రుజువు కావడంతో వారికి 235(2) సిఆర్.పిసి మేరకు రెండుసంవత్స రాలుకఠినకారాగారశిక్షవిధించారు. ఈకేసులోకోర్టుకానిస్టేబుల్‌ఎం.లోకనాథం హాజరయ్యారు.

## ద స్కూల్‌లో మాతృభాషా దినోత్సవం

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త**



తెలుగుదనం లోని గొప్పదనాన్ని తెలుసుకోవాలని ఎన్ని భాషలు నేర్చుకున్నా అమ్మభాషను మరవకూడదని ద స్కూల్ హెచ్‌ఎం పి.విశాల అన్నారు. ద స్కూల్‌లో ఏర్పాటు చేసిన మాతృభాష దినోత్సవంలో ఆమె మాట్లాడుతూ ఉద్యోగావకాశాల కోసం ఆంగ్ల భాషను నేర్చుకుంటూనే తెలుగు ప్రాభవాన్ని కొనసాగించాలన్నారు. విద్యార్థులచే అనంతరం ఏర్పాటు చేసిన ప్రసంగాలు, నాట్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విశ్వభారతి పాఠశాల్లలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** పట్టణంలోని గోపాలవనం వద్ద ఉన్న విశ్వభారతి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు పసల వీరాస్వామి మాట్లాడుతూ తెలుగుభాష యొక్క గొప్పతనాన్ని దాని యొక్క ప్రాముఖ్యతను వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామ్మూర్తి పంతులు తెలుగుభాషకు చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివయ్యకు వెండి వస్తువుల వితరణ



**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానంకు హైదరబాద్ వాస్తవ్యులు లక్కిరెడ్డి విశ్వనాథరెడ్డి మరియు కుటుంబసభ్యులతో కలసి స్వామిఅమ్మవార్లకు రూ.2లక్షలు విలువచేసే అభిషేకంకి పంచతంత్రం కోసం వెండిగిన్నె మరియు స్వామివారి వద్ద మంచినీటిని కోసం వెండిగిన్నె దేవస్థానానికి ధర్మకర్తల మండలి అంజూరుతారకశ్రీనివాసులు ఆధ్వర్యంలో వితరణగా అందించారు. కార్యక్రమంలోపట్టణ ప్రముఖులు వెంకటసుబ్బయ్య, లక్ష్మిపతి, శశి, బాలగౌడ్, మరియు దేవాలయఅధికారులుసుదర్శన్‌రెడ్డి, అర్చకులుకుమల్‌స్వామి, మరియు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## నాడు ముద్దులతో ముంచెత్తారు! నేడు పన్నులతో గుద్దుతున్నారు : సుధీర్‌రెడ్డి

**ఏర్పేడు(శ్రీకాళహస్తిరూరల్) ఆగస్టు 29 ప్రభాతవార్త :** నాడు ఒక్క చాన్సు అంటూ మీ వద్దకు వచ్చిన నేటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజల్ని ముద్దులతో ముంచెత్తారని నేడు వివిధ వడ్డింపులతో గుద్దుతున్నారని శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు, మంగళవారం ఆయన ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని ముసలిపేడులో పర్యటించారు. ఆయనకు గ్రామంలో పార్టీ నాయకులు ఘనస్వాగతం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన వరాలు ఉత్తుత్తిగా మారాయన్నారు. కేంద్రం అందిస్తున్న సహాయాన్ని తామే అందిస్తున్నట్లు ప్రభుత్వం బిల్డప్ ఇస్తుందన్నారు. దళిత, గిరిజన, వెనుకబడిన వారి సంక్షేమానికి స్పష్టమైన ప్రణాళికలతో తెలుగుదేశం ప్రభుత్వం ఉందన్నారు. నాలుగేళ్ళలో రాష్ట్రం ఎలా అధోగతి పాలైందో అర్థమౌతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయనతో పాటు పేరం ధనంజయులునాయుడు, ఒరెడ్డివారి గురువారెడ్డి, రంగినేని చెంచయ్య నాయుడు, శివశంకర్‌రెడ్డి, పేరం నాగరాజునాయుడు, హరినాయుడు, మల్లికార్జున్ నాయుడు, బాబు నాయుడు, ప్రసాద్, దివాకర్, అంకయ్య, మనోహర్‌నాయుడు, మురుగయ్య, కృష్ణవేణి, సుబ్రమణ్యం, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కార్డ్ ప్రైమ్ 2.0 విధానాన్ని రద్దు చేయాలి..!

–నేడు, రేపు దస్తావేజు లేఖరుల పెన్‌డౌన్



**చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** స్థిరాస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన కార్డ్ ప్రైమ్ 2.0 విధానాన్ని వెంటనే రద్దు చేయాలని మాజీ ఎంపిటిసి, డాక్యుమెంట్ రైటర్, తిరుపతి జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జె.ఎ.సి, దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం స్టీరింగ్ కమిటీ సభ్యుడు సి.ఎం.కేశవులు (బుజ్జి) డిమాండ్ చేశారు. ప్రజలకు, డాక్యుమెంట్ రైటర్లకు, స్టాంప్ వెండర్లకు వ్యతిరేకంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ బుధ, గురువారాలు రెండు రోజుల పాటు పెన్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పెన్‌డౌన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మహాభారత ఉత్సవాలలో ఉభయదాతలుగా పెదబాబు

**చంద్రగిరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



మహాభారత ఉత్సవాలలో మంగళవారం నరశింగాపురం పెదబాబు (రాజేంద్రప్రసాద్ రెడ్డి) దాతగా వ్యవహరించారు. పినపెద్ద విరూపాక్షి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాభారత ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సాయంత్రం ధర్మారాజుల వారి ఆలయానికి చేరుకున్న ఆయన శ్రీధర్మరాజుల వారికి, ద్రౌపదీ అమ్మవారికి సారెను సమర్పించారు. ఆలయ పూజారి ఆయనకు సాదర స్వాగతం పలికి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి తీర్ధప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆలయానికి, హరికథ భాగవతారిణికి, వాయిద్య బృందాలకు కానుకలను సమర్పించుకున్నారు.

## వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రాపురం, ఆగస్టు 29 ప్రభాతవార్త:** ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తామని వైసిపి యువజన నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. మంగళవారం నెత్తకుప్పం, నెత్తకుప్పం హెచ్‌డబ్ల్యు, పార్వతీ పురం, జయరాం నగర్, పాలమాకులపల్లి గ్రామాలలో గడపగడపకు హర్షిత్ రెడ్డి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎ.వి.బ్రహ్మానందరెడ్డి, జడ్పీటిసి ఢిల్లీరాణి భానుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి లావణ్య చంద్రబాబు, ఎంపిటిసి మంజుల సిద్దారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, మండల ఇన్‌చార్జ్ గణపతి నాయుడు, వైసిపి నెత్తకుప్పం పంచాయతీ కన్వీనర్ సాయిశశికాంత్, నాయకులు శ్రీనివాసులు, యశ్వంత్, మోహన్‌రావు, భాస్కర్ రాయల్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు మహిళా మ్యానిఫేస్టోపై మహిళల హర్షం



**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త :** మహిళలకు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫేస్టోపై నియోజకవర్గ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం తిరుపతి పార్లమెంటు తెలుగు మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో అట్టహాసంగా నిర్వహించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా ముందస్తుగా వినాయకుని ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. మహిళలందరు కూడా రాఖీలను యువగళం నేత నారాలోకేష్‌కు అందించాలని యువగళం పూర్తి విజయవంతం కావాలని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని పూజలు నిర్వహించి ఇంటింటికి ప్రచారం చేసి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు సుమతి, ప్రధాన కార్యదర్శి దుర్గ, ఊహ, జైశ్రీరమాదేవి, స్వర్ణమ్మ, చంద్రకళ, సునీమా, రైతు విభాగ జిల్లా ఉపాధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు, మాజీ కౌన్సిలర్ ప్రసాద్‌నాయుడు, బషీర్, షాకిరాలీ, మాజీ ట్రస్టుబోర్డు సభ్యుడు గుర్రప్పశెట్టి, మైనార్టీ సెల్‌ప్రధాన కార్యదర్శి జిలానీ, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సుబ్బయ్య, సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రమణ్యం(బుజ్జి), మాజీ టౌన్‌బ్యాంకు ఛైర్మన్ డివి.నారాయణ, యాదగిరి, బిసి సెల్ అధ్యక్షుడు ఎంఎస్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు మునిరాజయాదవ్, అద్దంకిట్టు, వెంకటేష్‌చౌదరి, సురేష్‌నాయుడు, అస్మత్, భాస్కర్‌గౌడ్, మోహన, ఆర్ముగం తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన శ్రీరేణుక మాతృ జాతర వేడుకలు

**తిరుపతి రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కాలూరు అరుందతీ వాడలో శ్రీ రేణుక మాతమ్మ జాతర వేడుకలు అంగరంగ వైభవంగా ముగిశాయి. అమ్మవారి జాతరవేడుకలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి అమ్మవారి అగ్నిగుంధ ప్రవేశం భక్తిశ్రద్ధల నడుమ జరిగింది. ఇందులో భాగంగా అమ్మవారి భక్తులు సంతానం కోసం, తమ కష్టాల తీరడం కోసం ఉపవాస దీక్షలతో పోతురాజు, అమ్మవారి అగ్నిగుంధ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సోమవారం వేకువజామున 3 గంటలకే మహిళలు, యువతులు తలంటు స్నానమాచరించి, సంప్రదాయ వస్త్రధారణలతో అమ్మవారికి పొంగళ్ళు పెట్టుకున్నారు. ఆలయంలో అమ్మవారి సన్నిధిలో నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జాతర వేడుకలను గ్రామస్థులు భక్తి ప్రపత్తుల నడుమ అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో చెంగయ్య, వెంకటయ్య, పి.మణికంత, శ్రీహరిరావు, ముని, మురళి, కప్పల గోపి, గోవర్ధన్ కుమార్, జస్సు, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలుగు బాషాదినోత్సవ వేడుకలు



**పుత్తూరు, ఆగస్టు 29 ప్రభాతవార్త :** స్థానిక శేషాసాయి పాఠశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథి చెంచయ్య మాట్లాడుతూ తెలుగు వ్యావహారిక భాష వ్యాప్తికి విశేష కృషి చేసిన గిడుగు రామ్మూర్తి 160వ జయంతిని పురస్కరించుకుని తెలుగు బాషా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. తెలుగు ఉపాధ్యాయుడు భాస్కర్ మాట్లాడుతూ వ్యావహారిక తెలుగు భాష కోసం గిడుగు రామ్మూర్తి ఉద్యమం చేశారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌బాబు, ఉపాధ్యాయురాలు లత, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

**నారాయణ స్కూల్లో** స్థానిక నారాయణ స్కూల్లో మంగళవారం తెలుగు బాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎజిఎం కిషోర్ మాట్లాడుతూ మాతృభాష కళ్ల వంటిదని, పరాయి భాష కళ్లద్దాల వంటిదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ సబిత, ప్రియ, డీన్ వెంకటేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంతా శుభాలు కలిగించు స్వామీ

–ముగిసిన పవిత్రోత్సవాలు



**తిరుమల,ఆగస్టు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తుల వల్ల, అర్చకులు, అధికారుల వల్ల కైంకర్యాల్లో, పూజల్లో ఏదేని పొరబాట్లు జరిగినా క్షమించాలని వేడుకుంటూ మలయప్పస్వామి ఉత్సవర్లకు మూడురోజులు జరిపించిన పవిత్రోత్సవాలు మంగళవారంంతో ముగిశాయి. లయ అర్చకులు సాయంత్రం ఉత్సవమూర్తులను ఆలయ మాడవీధుల్లో ఊరేగించారు.

## తెలుగుభాషా దినోత్సవాన...గిడుగు రామ్మూర్తికి నివాళులు

**తిరుపతి,ఆగస్టు 29ప్రభాతవార్త :**



తెలుగుభాషాభివృద్ధికి ఎనలేని కృషిచేసిన తెలుగుభాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతుల చిత్రపటానికి రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుభాషను వ్యవహారిక భాషలో రచనలు రావాలని గ్రాంధికం అందరికీ అర్ధం కాదని భావించి వాడుక భాషల్లో రచనలు సాగించి తెలుగుభాషాభివృద్ధికి గిడుగు రామ్మూర్తి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో తెలుగు మాతృభాష దినోత్సవాన్ని మంగళవారం కళాసంస్థ కార్యాలయంలో జరుపుకున్నారు. అనేకమంది కవులు, కళాకారులు తెలుగు వ్యవహారిక భాషలో రచనలు సాగించి తెలుగు భాష ఔన్నత్యానికి కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలుగుభాష అభిమానులు కళాకారులు కొత్తపల్లిమునిరత్నం, జేజిరెడ్డిలను రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి కళాకారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కెఎన్‌రాజా, అక్కినపల్లి మునికృష్ణయ్య యాదవ్, సుబ్రమణ్యంరెడ్డి, శాంబోలుహరినాథ్, జయంత్, రాజశేఖర్, తిరుపాల ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ విగ్రహ ఏర్పాటు

–తిరుపతి ఒలంపింక్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.ప్రవీణ్

**తిరుపతి ప్రెస్‌క్లబ్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



రానున్న రెండు నెలల్లో హాకీ మాంత్రికుడు, తన క్రీడా ప్రతిభతో భారతదేశానికి వన్నె తెచ్చిన ధ్యాన్‌చంద్ విగ్రహాన్ని శ్రీనివాస క్రీడా సముదాయంలో నెలకొల్పుతామని తిరుపతి ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డా॥యలమంచిలి ప్రవీణ్ స్పష్టం చేశారు. మంగళ వారం హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ జన్మదినం సందర్భంగా జరుపుకునే జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీని జిల్లా ఒలంపిక్ అసోసియేషన్, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు నిర్వహించారు. ఈ ర్యాలీని జాతీయ హాకీ సమాఖ్య మాజీ ఉపాధ్యక్షురాలు శాంతారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఈఓ డా॥మురళీ కృష్ణ, చీఫ్ కోచ్ సయ్యద్, ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వై.ప్రవీణ్, శ్రీధర్, కోశాధికారి సాయికుమార్, జిల్లా డిఈఓ డా॥వి.శేఖర్, ఎంఈఓ బాలాజి, జెన్ అకాడమీ కార్యదర్శి చీనేపల్లి కిరణ్‌కుమార్, స్కూల్ గేమ్స్ కార్యదర్శులు విజయకుమారి, బాబు, పిడిలు చంద్రశేఖర్, శిరీష రాజు, రేఖ, జెన్ అకాడమీ క్రీడా సంఘాలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఒక్క చాన్సుతోముంచే పాలన కావాలా...

మాట తప్పని నాయకుడు కావాలా?



**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ఒక్కఛాన్సు అంటూ వాడ వాడల్లో తిరిగి అధికార పీఠమెక్కి ప్రజల జీవితాలతో చెలగాటమాడే ప్రభుత్వం పాలకులు కావాలా? మాట తప్పక శాశ్వత అభివృద్ధికి పాటు నాయకుడు కావాలో తెల్చుకునే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం నాయకులు మంగళవారం 15వ వార్డులోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. పేద ముస్లింకు రక రకాల పథకాలతో ఆదుకున్న నాయకుడు చంద్రబాబునాయుడు అని అధికార పీఠమెక్కిన నాలుగు సంవత్సరాల నుంచి రక రకాల చెత్త పన్నులతో ప్రజల నడ్డివిరుస్తున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అని ప్రజలకు వివరిస్తూ రాబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ జారి మిని మేనిఫేస్టోలో అంశాలను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం నాయకకులు కంఠారమేష్ బి.రేణుకమ్మ, కృష్ణవేణి, సుభాషిని, మాజీ కౌన్సిలర్లు ప్రసాద్‌రావు, అనిత, బషీర్, జిలానిబాషా, శ్రీలక్ష్మీ, సుజాత, షకీర్ అలి, గోపినాథ్, అస్మత్, సుబ్బయ్య, కిట్టు , చౌదరి ప్రతాప్; మునిరాజాయాదవ్, సురేష్, అనిల్, మస్తాన్, సురేష్‌నాయుడు, అమరావతి, వసంతమ్మ, సరోజనమ్మ, యాదగిరి, శివారెడ్డి, చంద్రకళ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల వివరాలు పరిశీలించిన కలెక్టర్

**నాయుడుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :**



నాయుడుపేట మండలం విన్నమాల సచివాలయం పరిధిలోని 73, 74 నంబర్ల పోలింగ్ స్టేషన్లను తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్ల వివరాలను పరిశీలించారు. గ్రామం నుంచి బయటకు వెళ్లిపోయిన ఓటర్లు, మరణించిన ఓటర్లతో పాటు ఓటర్ల మార్పులు చేర్పుల వివరాలపై ఆరా తీశారు. ఆయన వెంట సూళ్లూరుపేట ఆర్డీఓ చంద్రముని, నాయుడుపేట తహశీల్దార్, సిబ్బంది ఉన్నారు.

## సూళ్లూరుపేటలో తెలుగుభాషా దినోత్సవం

**సూళ్లూరుపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త :**



సూళ్లూరుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గిడుగు వెంకటరామమూర్తి పంతులు జయంతిని పురస్కరించు కొని తెలుగుభాష వారోత్సవాల్లో భాగంగా ప్రత్యేక కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నారుపోలూరులోని ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా వారోత్సవాలను ప్రారంభించి విద్యార్థులకు సామెతలు, పొడుపుకథలు, వ్యాసరచన, వక్తృత్వ, తెలుగుభాషకు సంబంధించిన పాటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ఎ.దశరథరెడ్డి మాట్లాడుతూ దేశభాషలందు తెలుగులెస్స అనే నానుడిని నిజం చేసే దిశగా ప్రతి ఒక్కరు గిడుగు రామమూర్తి పంతులును ఆదర్శంగా తెలుగుభాషపై మక్కువ పెంచుకోవాలని సూచించారు. అనంతరం పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి వినయ్‌కుమార్, సుంకర ప్రతిమ, తన్నీరు శేషగిరిరావు, డాక్టర్ సాయిబాబా, అలవల సుధాకర్‌రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, జ్యోతిలక్ష్మి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు బాషను ఎన్నటికీ మరువరాదు : కమాండెంట్ ప్రకాష్



**వెంకటగిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:** మాతృబాష తెలుగు బాషను ఎన్నటికి మరువరాదని 9వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్ కమాండెంట్ ప్రకాష్ తెలిపారు. 9వ బెటాలియన్‌లో తెలుగు బాషా వారోత్సవాల్లో భాగంగా గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి కార్యక్రమం జరిగింది. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమాండెంట్ పి.ప్రకాష్ మాట్లాడుతూ విదేశాల్లో ఉన్న తెలుగు బాషను మరువరాదని తెలిపారు. తెలుగువారివని గొప్పగా చెప్పుకోవాలని సూచించారు. అనంతరం క్యాంప్ స్కూల్ నందు పని చేసే తెలుగు టీచర్ రుద్రాంబ, ఆర్ఐ నందీశ్వర్‌రావులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ ఆనంద్ కన్నా, డీఎస్పీ రామ్‌కుమార్, డాక్టర్ శేషమ్మ, పరిపాలన అధికారి చంద్రమౌళి, మినిస్ట్రీయల్ స్టాఫ్, ఆఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాష్‌భావితరాలకు ఎన్‌టీఆర్ ఆదర్శం

– ఓజిలి మండల టిడిపి అధ్యక్షుడు విజయకుమార్‌నాయుడు

**ఓజిలి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** తెలుగు ప్రజలు గర్వించేలా సినీ, రాజకీయ రంగాలలో ఒక అసాధారణ చరిత్రను నందమూరి తారక రామారావు సృష్టించారని ఓజిలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా వంద రూపాయల కాయిన్‌పై ఆయన బొమ్మను ముద్రించడం సంతోషదాయకమని చెప్పారు. ఓజిలి మండల టీడీపీ అధ్యక్షులు జి.విజయకుమార్‌నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కారనయదర్శి దాసరి నిరంజన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంకణాల సత్యవరప్రసాద్‌నాయుడు, పాడి వెంకట సుబ్బయ్య మాట్లాడారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా 100 రూపాయల కాయిన్‌పై టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ దివంగత నందమూరి తారక రామారావు బొమ్మ ముద్రించడం సంతోషంగా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి పూర్వ వైభవం వస్తుందని, టీడీపీ తెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ రాష్ట్రం అభివృద్ధిపథంలో నడుస్తుందని, రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటారని పేర్కొన్నారు.

## తేనెకంటే తియ్యనిది తెలుగుభాష

**పెద్దపంజాణి ఆగస్టు29 ప్రభాతవార్త :**



తేనెకన్నా తియ్యనిది తెలుగుభాష అని మదర్‌థెరిసా పాఠశాల (సిబిఎస్‌సి) డీన్ డా॥వై.మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం లింగాపురం సమీపంలోని మదర్‌థెరిసా పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవవేడుకలు, గిడుగు రామూర్తి జయంతిని పురష్కరించుకుని హట్టహాసంగా నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్‌చే బహుమతులు అందజేసారు. మదర్‌థెరిసా విద్యాసంస్థల అధినేత పాఠశాల కరస్పాండుంట్ ఎం.రవీంద్రబాబు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ఘనంగా జాతీయ క్రీడాదినోత్సవం

**కుప్పంరూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త :**



కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్‌లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల వైస్ ఛైర్మన్ డా॥ సునీల్ రాజ్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. ఒలంపిక్స్‌లో దేశానికి పతకాలు సాధించిన గొప్ప వ్యక్తి ధ్యాన్‌చంద్ అని పేర్కొన్నారు. అంతకుముందు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూజలు చేశారు. కార్యక్రమంలో సిఇఒ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ డా॥ సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ డా॥ భాస్కరన్, పిడి సతీష్, పిఆర్వో ప్రవీణ్, పిఇ మాధవన్, ప్రిన్సిపాళ్లు సుధారాణి, విమల జోసెఫ్ పాల్గొన్నారు.

## మండలంలో 15వ ఆర్ధిక సంఘం నిధులతో అభివృద్ధి

**పుత్తూరురూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



మండలంలో 15వ ఆర్ధిక సంఘం నిధులతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీపీ మునివేలు పేర్కొన్నారు. పుత్తూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం ఆమె అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం తడుకు ఎంపీటీసీ సభ్యురాలు సుబ్బరత్నమ్మ, తడుకు సర్పంచ్ వెంకటేష్‌లు మాట్లాడుతూ పంచాయతీలకు ఇస్తున్న నిదులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తోందని, నిధులు లేక పోవడంతో పంచాయతీల్లో కనీసం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టలేనిపరిస్థితి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు ఇవ్వలేని దుస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించిన నిధులను వెంటనే పంచాయతీల ఖాతాలకు జమ చేయాలన్నారు. ఈ విషయమై ఎంపీడీవో ఇందిరమ్మ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయ తీలకు విడుదల చేశారని, ఆ నిధులతో వెంటనే పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గ్రీన్ అంబాసిడర్లకు వేతన బకాయిలు చెల్లించాలన్నారు. మండలంలో 15వ ఆర్థిక సంఘం నిధులు, మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు రూ.1.50 కోట్లతో అన్ని పంచాయతీల్లో అభివృద్ధి పనులు కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. మురుగునీటి కాలువలు, రోడ్లు, తాగునీటి సౌకర్యం మర్మతుల వంటిపనులు చేపట్టామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేయాలన్నారు. వ్యవసాయాధికారి కోదండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతులకు రైతు భరోసా అందిస్తున్నట్లు తెలిపారు. అయితే కొందరు రైతులు కౌలు రైతులకు అగ్రిమెంట్ ఇవ్వడం లేదని, దీంతో కౌలు రైతులకు రైతు భరోసా వర్తించడం లేదు. కౌలు రైతులకు కౌలుకు ఇస్తున్నట్లు అంగీకారం పత్రం ఇస్తే రైతు బరోసా నిధులు పడతాయన్నారు. రైతులు అపోహలు వీడి వారికి కౌలుకు ఇస్తున్నట్లు పత్రం ఇవ్వాలన్నారు. రైతులకు ఖరీఫ్‌లో జనుము, జీలుగ, విత్తనాలు అందించినట్లు తెలిపారు. ఎంఈవో తిరుమలరాజు మాట్లాడుతూ నాడు–నేడు కార్యక్రమం ద్వారా అన్ని పాఠశాలలు బాగు చేస్తున్నట్లు తెలిపారు. బడి, బయట ఉన్న పిల్లలను గుర్తించి బడికిపంపాలన్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖ అధికారులు చేసిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. సమావే శంలో విమలయ్య, సీడీపీవోపద్మజ, ఏపీవోభార్గవి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



## మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 29 ప్రభాతవార్త :** ఆడిమాసంలోని ఆడికృత్తిక సందర్భంగా మొక్కులు తీర్చుకోలేని భక్తులు తరువాత మూడవ వారం మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో మంగళవారం శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలోని విజ్ఞాన గిరిపై వెలసిన కుమారస్వామి ఆలయానికి భక్తులు మొక్కులు తీసుకున్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయం ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పసుపు బట్టలు ధరించికావడితో కుటుంబసభ్యులు వెంటరాగా మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం స్వామి అభిషేకంలో పాల్గొన్నారు.

ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాం..!

## సీఎం జగన్ నగరి పర్యటన ద్వారా ఒరిగింది శూన్యం : టీడీపీ నాయకులు

**నగరి, ఆగస్టు 29 ప్రభాతవార్త:** సీఎం పర్యటనకు 10 కోట్లు ఖర్చు పెట్టి ప్రజా ధనం దుర్వినియోగం చేశారని నగరి టీడీపీ నాయకులు తెలిపారు. మంగళవారం నగరిలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాడు పాదయాత్రలో ఇచ్చిన ఒక్క హామీ అయినా నిలబెట్టుకున్నామని చెప్పుకోలేక పోయారని, నాడు నగరి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మెల్యే ఎందుకు అడగలేదని తెలిపారు. జగన్ భజన చేసుకోవడానికి ఇన్ని కోట్లు ప్రజా ధనం వృథా చేస్తారా సీఎం హోదాలోనగరికి ఏమైనా వరాలు కురిపిస్తారని ఆశించిన జనానికి నిరాశ మిగిలింది. పవర్‌లూమ్స్ కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ హామీ ఏమైందని ప్రశ్నించారు. నగరి–గాలేరు 6 నెలలో పూర్తి చేస్తామని ఇప్పుడు ఏమైంది. చెల్లికి మళ్లీ మళ్లీ పెళ్లి అన్నట్లు చెంగారెడ్డి తెచ్చిన 100 పడకల ఆస్పత్రికి మళ్లీ శంకుస్థాపన ఏమిటని తెలిపారు. సమావేశంలో నగరి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.